Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 33 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 26 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్

ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే

పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం



2లో..

## రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి

అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ



2లో..

## బిసి రిజర్వేషన్లు తప్పేల తడక

కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది

ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు

బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో..



## ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

### ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ప్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది.
ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.




### పి-4 లోగో ఆవిష్కరణలో చంద్రబాబు

# 250 కుటుంబాల దత్తత

అమరావతి: కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శు క్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు- వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆ క్రమంలో పీ4లో మార్గదర్శులుగాముఖ్యమంత్రితోపా టు- ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.



## ప్రధాని మోడీనే అవమానిస్తారా

**పొన్నంనో...మహేశ్ గౌడ్‌నో సిఎం చేస్తారా**

**సిఎం రేవంత్ వ్యాఖ్యలకు బిజెపి అధ్యక్షుడు రామ్ కౌంటర్**

హైదరాబాద్:రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని సిఎం మాట్లాడాలన్నారు. బిసి రిజర్వేషన్లపై తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు.




## అమరావతి చుట్టూ భూ బాగోతం

### పదెడ్లకు పేదల భూములు కట్టబెట్టే కుట్ర
### ఏడాది దాటినా సామాన్యుల సమస్యలు పట్టిని ప్రభుత్వం
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

విజయవాడ: ఏడాది పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసమస్యలను పూర్తిగా గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వానికి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ భూములెలా కారు చౌకగా కట్టబెట్టాలి, వారు దోచుకోవడానికి ఎంత తొందరగా అనుమతులివ్వాలనే ధ్యాస తప్పా మరో పని లేకుండా పోయిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో ఆపార్టీ ఎన్‌టిఆర్‌జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఎం కేరళ మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అగ్రనాయకులు వివిస్ అచ్యుతానందన్ చిత్రపటానికి.. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... ప్రభుత్వంలోని ప్రతి స్థాయిలో అవినీతి అడుగడుగునా రాజ్యమేలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక చర్యలు, పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీల మోత, స్మార్ట్‌మీటర్ల ప్రమాదం వంటి సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 56 మండలాల 'సిఆర్‌డిఎ రాజధాని' ప్రాంత పరిధిలో జరుగుతున్న హడావుడి అంతా బడా కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి తప్పా... ఈ ప్రాంత ప్రజలను పూర్తిగా కూటమి ప్రభుత్వం వదిలేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది కాలం కూటమి ప్రభుత్వ పని తీరును పరిశీలిస్తే మంత్రులు దగ్గర నుంచి ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటు-లో లేకుండాపోయారని, ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. స్వదేశీ, విదేశీ బడాకంపెనీలకు విలువైన భూములను ఎలా దోచిపెట్టాలి.

## మాల్దీవులకు భారత్ అండ

న్యూఢిల్లీ: భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

న్యూఢిల్లీ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

## వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

### దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి

న్యూఢిల్లీ: స్వవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి.

## నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ నిర్వహించేలా కేందప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు.జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్



పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ది వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.



## రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

అమరావతి: రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు. ..ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ- చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు -టె-ండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ- కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీ-లు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి... సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టు-కునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి...

## బిసి రిజర్వేషన్లు తప్పల తడక



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు.

బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక



# క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్..



క్రెడిట్ కార్డులు వాడుతున్న వారికి అలర్ట్. ఈ కొత్త ఏడాదిలో ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ సహా మరో రెండు దిగ్గజ బ్యాంకులు కొత్త రూల్స్ తీసుకొచ్చాయి. క్రెడిట్ కార్డు బెనిఫిట్స్, ఛార్జీల్లో కీలక మార్పులు చేశాయి. ఆయా బ్యాంకుల కార్డులు వాడుతున్న వారు కచ్చితంగా తెలుసుకోవాలి. దేశంలోని దిగ్గజ బ్యాంకులు ఈ కొత్త ఏడాది 2025లో క్రెడిట్ కార్డు రెగ్యులేషన్స్ సవరించాయి. రివార్డ్ పాయింట్లు, ఛార్జీల వంటి కీలక అంశాల్లో మార్పులు చేశాయి. ఈ క్రమంలో ఆయా బ్యాంకుల కార్డులు ఉపయోగిస్తున్న వారు కచ్చితంగా ఈ రివార్డులు, కొత్త ఛార్జీల గురించి తెలుసుకోవాలి. లేదంటే బెనిఫిట్స్ కోల్పోవడమే కాకుండా చిన్న చిన్న పొరపాట్లతో భారీగా ఛార్జీలు, పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, యెస్ బ్యాంకులు క్రెడిట్ కార్డు రూల్స్ మార్చాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

**బ్యాంకుల వారీగా కొత్త మార్పులు ఇవే..**

**యాక్సిస్ బ్యాంక్:**

రివార్డులపై కొత్త రిడెంప్షన్ ఫీజులు, వడ్డీ రేట్లలో మార్పులు, ఇంధన, అద్దె చెల్లింపులు, వాలెట్ లోడ్‌పై కొత్త ఛార్జీలు విధిస్తోంది.

**యెస్ బ్యాంక్:**

విమాన టికెట్, హోటల్ రిజర్వేషన్లపై రివార్డ్ పాయింట్లను తగ్గించేసింది. లాంజ్ బెనిఫిట్స్ కోసం లిమిట్ పెంచింది.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్:**

రూ.50 వేలు ఆపైన బిల్లులు చెల్లిస్తే ఇకపై 1 శాతం ఫీ కట్టాల్సి ఉంటుంది. అలాగే ఫ్యూయల్ ట్రాన్సాక్షన్లు రూ.15000 పైన చేస్తే సైతం 1 శాతం ఫీ పడుతుంది.

**ఎస్‌బీఐ కార్డ్:**

ఎడ్యుకేషన్, గవర్నమెంట్ బిల్స్, రెంట్, బీబీపీఎస్ చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను నిలిపివేసింది. అలాగే యుటిలిటీ బిల్లులు రూ.50 వేల పైన చేస్తే 1 శాతం ఫీ చెల్లించాల్సి వస్తుంది. ఈ కొత్త మార్పులను క్రెడిట్ కార్డు యూజర్లు కచ్చితంగా తెలుసుకోవాలి. ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా సర్‌ప్రైజ్ ఛార్జీల నుంచి తప్పించు కోవచ్చు. రివార్డ్ పాయింట్లు, బెనిఫిట్స్‌ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవచ్చు. అలాగే రెగ్యులర్‌గా క్రెడిట్ ప్రొఫైల్ అనుసరించడంతో క్రెడిట్ కార్డు పేమెంట్లు సమయానికి చెల్లించగలుగుతారు. దీంతో మీ క్రెడిట్ రేటింగ్ సురక్షితంగా ఉంటుంది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా క్రెడిట్ కార్డ్ మేనేజ్మెంట్ సులభతరమవు తుంది. క్రెడిట్ కార్డు సభ్యులు ఈ మార్పులను కచ్చితంగా పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని ద్వారా తమ డబ్బును ప్లాన్ ప్రకారం ఖర్చు చేస్తారని, నియంత్రణలో ఉంటారని చెబుతున్నారు. ప్రతి విషయంపై అవగాహన కలిగిఉండడం ద్వారా బెనిఫిట్స్‌ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవచ్చంటున్నారు.

# డిపాజిట్లపై వడ్డీ రేట్లు భారీగా తగ్గించిన బ్యాంకు..




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల కీలక రెపో రేట్లను ఎట్టకేలకు ఐదేళ్ల తర్వాత తగ్గించిన సంగతి తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లు తగ్గించి.. 6.50 శాతం నుంచి 6.25 శాతానికి చేర్చింది. ఈ క్రమంలో ఆయా బ్యాంకులు ఇప్పటికే రెపో లింక్డ్ రుణ రేట్లు తగ్గించగా.. తాజాగా ప్రముఖ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వడ్డీ రేట్లను తగ్గించేసింది. దీంతో డిపాజిట్లపై రాబడి తగ్గనుంది.

డీసీబీ బ్యాంక్ వడ్డీ రేట్లు

ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన డీసీబీ బ్యాంకు షాకింగ్ ప్రకటన చేసింది. రూ. 3 కోట్లకు లోబడిన రిటైల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన కొన్ని టెన్యూర్లపై ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. గరిష్టంగా 65 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించడం కస్టమర్లకు నిరాశ కలిగిస్తుందని చెప్పొచ్చు. సవరించిన ఈ వడ్డీ రేట్లు 2025, ఫిబ్రవరి 14 అంటే నేటి నుంచే అమల్లోకి వస్తాయని పేర్కొంది. దీంతో ఇప్పుడు వడ్డీ రేట్లు సాధారణ ప్రజలకు వారం నుంచి పదేళ్ల వరకు వ్యవధి డిపాజిట్లపై 3.75 శాతం నుంచి గరిష్టంగా 8.05 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4.25 శాతం నుంచి 8.55 శాతంగా ఉన్నాయి.

ఇటీవల భారతీయ రిజర్వ్ బ్యాంక్.. రెపో రేట్లను తగ్గించింది. 2023 నుంచి స్థిరంగా ఉంచుతూ.. 2020 నుంచి అసలు తగ్గించకుండా వస్తుండగా.. తాజాగా 25 బేసిస్ పాయింట్లు తగ్గించగా 6.50 శాతం నుంచి 6.25 శాతానికి చేర్చింది. ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గిస్తే.. వెంటనే బ్యాంకులు రెపో ఆధారిత లోన్ వడ్డీ రేట్లు తగ్గించాల్సి ఉంటుంది. ఇప్పుడే ఆయా బ్యాంకులు ఈ లోన్ వడ్డీ రేట్లు తగ్గించగా.. ఫ్లోటింగ్ రేట్ ఆధారిత లోన్ తీసుకున్న వారికి లోన్ ఈఎంఐ లేదా టెన్యూర్ తగ్గించుకునే వెసులుబాటు కలిగింది. ఇంకా కొత్తగా లోన్లు తీసుకునేవారికి కూడా తక్కువ వడ్డీ రేటుకే లభించనున్నాయి.

ఇదే క్రమంలో బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గిస్తుంటాయి. ఇప్పుడు ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్.. డీసీబీ బ్యాంకు కూడా అదే పని చేసింది. అయితే ఊహించిన దాని కంటే ఎక్కువగా.. అంచనాలకు మించి వడ్డీ రేట్లలో కోతలు విధించింది. దీంతో డిపాజిట్లపై రాబడి గతంలో కంటే తగ్గుతుందని చెప్పొచ్చు.

26 నెలల నుంచి 37 నెలల వరకు వ్యవధి డిపాజిట్లపై వడ్డీ రేట్లను 55 బేసిస్ పాయింట్ల మేర తగ్గించగా.. గతంలో 8.05 శాతం వడ్డీ రేటు ఇప్పుడు అది 7.50 శాతానికి దిగొచ్చింది. 37-38 నెలల డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 8.05 శాతం నుంచి 7.85 శాతానికి చేర్చింది.

38 నెలల నుంచి 61 నెలల వ్యవధి డిపాజిట్లపై చూస్తే 65 బేసిస్ పాయింట్ల మేర కోత విధించి 8.05 శాతం నుంచి 7.40 శాతానికి తగ్గించింది. సీనియర్ సిటిజెన్లకు కూడా ఇదే రేంజ్‌లో వడ్డీ రేట్లను తగ్గించింది. ఇక అత్యధిక వడ్డీ రేటు ప్రస్తుతం సాధారణ ప్రజలకు, సీనియర్ సిటిజెన్లకు 19-20 నెలల డిపాజిట్లపైనే ఉంది. వీరికి వరుసగా ఇక్కడ 8.05 శాతం, 8.55 శాతంగా ఉన్నాయి.

# దడపుట్టిస్తున్న బంగారం..

మన దేశంలో బంగారం అంటే ముందుగా మహి ళలే గుర్తుకొస్తారు. పెళ్లి, పండగ, ఇతర వేడుక ఏదైనా ఆడవారి మెడల్లో మెరిసే బంగారు ఆభర ణాలే కనిపిస్తాయి. బంగారానికి భారతదేశంలో అంతలా డిమాండ్ ఉంటుంది. అయితే ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితులు కనిపించట్లేదు. పెళ్లిళ్లు చేయాలన్నా.. బంగారం ధర చూసి బెంబేలెత్తిపో తున్నారు. దీంతో గోల్డ్ ప్లేటెడ్ సిల్వర్ జువెల్లరీకి డిమాండ్ పెరుగుతోంది.

భారత్‌లో బంగారం ధరలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా అనిశ్చితి పరిస్థితులు ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. భారత్ సహా ఇంటర్నేషనల్ మార్కెట్లో కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల్లో ట్రేడవుతున్నాయి. దీంతో కొనుగోలు చేసేందుకు జంకుతున్నారు. ఇక భారతీయులకు ముఖ్యంగా మహిళలకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో వేరే చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా వివాహం అయినా, ఏదైనా పండగ సమయం అయినా వారి మెడల్లో మెరిసే గోల్డ్ జువెల్లరీనే గుర్తొస్తుంది. ఏ ఆదాయ వర్గమైనా.. మహిళల కోసం తమ స్థోమతకు తగ్గట్లుగా బంగారం, ఇతర వజ్రాభరణాలు కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా పెళ్లి సమయంలో వధువు ధరించే నగలపై ఆసక్తి ఇంకాస్త ఎక్కువే ఉంటుంది. అయితే ఇప్పుడు మాత్రం తమ పిల్లలకు పెళ్లి చేస్తున్న తల్లిదం డ్రులకు .. బంగారం ధరలు చూస్తే వణికిపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ ఏడాది ప్రారంభంలో మేలిమి బంగారం ధర అంటే 24 క్యారెట్ల గోల్డ్ రేటు తులం రూ. 101000 వేల స్థాయిలో ఉండగా.. విపరీతంగా పెరిగిపోయి ంది. ఇప్పుడు అది రూ. 101000 వేల స్థాయికి పెరగడ ం గమనార్హం. అంటే 45 రోజుల వ్యవధిలోనే 10 గ్రాములపై రూ. 101000 వేల వరకు పెరిగింది.




దీంతో పెళ్లి చేయాలనుకున్న ఆలోచనతో ముందే బంగారం కొనిపెట్టుకున్నవారికి ఇబ్బందేం లేదు. ఇప్పుడు కొనాలనుకుంటున్న వారికి ఈ ధరలు చూస్తే చుక్కలు కనిపిస్తున్నాయి. అంతకంతకూ పెరుగుతూ పోతుండటంతో గుండెల్లో దడ మొదైలంది.

సాధారణంగా మధ్యతరగతి ఆదాయ వర్గీయులు.. పెళ్లి కుమార్తె లేదా కోడలు కోసం కనీసం 100 గ్రాముల బంగారు ఆభరణాలైనా కొంటుంటారు. అంటే.. వీరికి ఈ 45 రోజుల్లోనే రూ. లక్ష అదనంగా భారమైందన్నమాట. రేట్లు ఇంతలా పెరిగిపోయిన క్రమంలో బంగారు ఆభరణాలకు దేశంలో డిమాండ్ కూడా భారీగా తగ్గిందని చెప్పొచ్చు. సేల్స్ పడిపోతున్నా యి. కార్పొరేట్ సంస్థల్లో బంగారం.. మార్కెట్ ధరకే విక్రయమవుతున్నప్ప టికీ.. కొన్ని జువెల్లరీలో మాత్రం కాస్త తక్కువ ధరకే విక్రయించేందుకు సిద్ధపడుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ ఉన్నప్పటికీ.. ఆ స్థాయిలో గిరాకీ లేదని విక్రేతలు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఇప్పుడు ఈ సీజన్‌లో విక్ర యాలు దాదాపు సగానికిపైగా పడిపోయినట్లు చెబుతున్నారు. గోల్డ్ రేట్లు అందుబాటులో లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్ర మెహతా తెలిపారు.

# మీ పార్ట్నర్‌కి ఈగిఫ్ట్‌తో భరోసా ఇవ్వండి!

ప్రపంచం మొత్తం ఫిబ్రవరి 14వ తేదీన ప్రేమికుల రోజును జరుపుకొంటోంది. ఈ రోజున ప్రేమ కానుకలు ఇచ్చిపుచ్చుకుంటారు. మీరు కూడా మీ పార్ట్నర్‌కి గిఫ్ట్ ఇవ్వాలనుకుంటున్నారా? అయితే, ఎప్పటిలా కాకుండా ఆర్థిక భరోసా కల్పించే ఓ మంచి కానుక ఇవ్వండి. ప్రేమికుల రోజున తమ వాలెంటైన్‌కి కానుకలు ఇస్తారు. దంపతులూ ఈ ప్రత్యేక రోజున గుర్తుండిపోయే ప్రేమ కానుకలను తమ జీవత భాగస్వామికి ఇస్తారు. మీరు కూడా మీ ప్రేమకు గుర్తుగా మీ పార్ట్నర్‌కి ప్రేమ కానుక ఇవ్వాలనుకుంటున్నారా? అయితే, ఒక నిమిషం ఆగి ఆలోచించండి. సాధారణ కానుకలకు బదులుగా ఆర్థిక రక్షణ ఇచ్చే గిఫ్ట్ ఇవ్వండి. ఇది కాస్త కొత్తగా, వింతగా అనిపించినా అది మీ భాగస్వామి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఆర్థికంగా భరోసా ఇచ్చే కానుకలు చాలా ఉన్నాయి.

వాలెంటైన్స్ డే మీ భాగస్వామి తో కలిసి ఒక జాయింట్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించండి. ఇది కచ్చితంగా మంచి కానుకే అవుతుంది. ఇద్దరూ కలిసి ఒక బడ్జెట్ తయారు చేసుకోండి. ఇది సరదాగా ఉండక పోయినా



మీ జీవితంపై ప్రభావం చూపిస్తుంది. మీ భవిష్యత్తుకు ఆర్థిక భరోసా ఇస్తుంది. మీరిద్దరూ కలిసి డబ్బు గురించి చర్చించుకునేం దుకు సమయం ఇస్తుంది. మీ ఇంటి బడ్జెట్ సరిగా ఉండేలా చేస్తుంది. మీ రోజు వారీ ఖర్చుల నియంత్రణకు ఇది తోడ్పడుతుంది. మీ పార్ట్నర్‌కి ఆర్థిక రక్షణ కల్పించేలా డిపాజిట్లు లేదా పెట్టుబడులు మంచి కానుకగా చెప్పవచ్చు. అందుకోసం మీరు మ్యూచువల్ ఫండ్ సిప్ పెట్టుబడిని ప్రారంభించవచ్చు. బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా రికరింగ్ డిపాజిట్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంచి కంపెనీలో షేర్లు కొనుగోలు చేయడం వంటివి చేయవచ్చు. మీ భాగస్వామికి ఇన్సూరెన్స్ గిఫ్ట్‌గా ఇవ్వండి. అది ఆరోగ్య బీమా, జీవిత బీమా, టర్మ్ ప్లాన్స్ ఏదైనా కావచ్చు. అనుకోని సంఘటన ఎదురైన ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు బీమా మిమ్మల్ని కాపాడుతుంది. మీ భాగస్వామికి అవసరమైన ప్రతిదానికీ మీరు ఎల్లప్పుడూ దగ్గర ఉండడం వీలుపడదు. అయితే మీరు ఎప్పుడైనా వారికి ఫ్లెక్స్ పే తో వ్యక్తిగత క్రెడిట్ లైన్‌ను అందించ వచ్చు. వారు ఎప్పుడైనా స్వల్పకాలిక, చిన్న, అత్యవసర అవసరాల కోసం దీనిని ఉపయోగిం చుకోవచ్చు. మీరు మీ అప్పటి అవసరాలకు ఫైనాన్స్ చేడానికి క్రెడిట్‌ని ఉపయోగించాల నుకున్న ప్రతిసారీ మీరు లోన్ కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం ఉండదు.

# పెంపుడు శునకాన్ని వండుకుని తిన్న పెట్రోలింగ్ సిబ్బంది..

హైవేపై పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది చేసిన పని ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రేమగా పెంచుకున్న పెంపుడు శునకాన్ని 8 మంది సిబ్బంది వండుకుని తినడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. తమ పెంపుడు శు నకం తప్పిపోయిందని.. దాన్ని వెతికి పెట్టిన వారికి ఏకంగా రూ.5 లక్షలు రివార్డు ఇస్తానని యజమాని ప్రకటించగా.. ఆ శునకాన్ని వండుకుని తిన్నారనే విషయం తెలిసి ఆమె గుండెలు అవిసేలా రోదించింది. తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఆ పెంపుడు శునకాన్ని చూసుకున్నానని పేర్కొంది.

పెంపుడు జంతువులను వాటి యజమానులు ఎంతో ప్రేమగా చూసుకుంటారు. వాటిని తన ఇంట్లో ఒక సభ్యులుగా చూస్తూ ఉంటారు. సాధారణంగా పెంపుడు జంతువు అంటే ఎక్కువగా కుక్కను పెంచుకుంటూ ఉంటారు. దాని ఆలనా పాలనా చూసుకునేందుకు నెలకు భారీగా ఖర్చు చేస్తూ ఉంటారు. దాని భోజనం, వ్యాక్సిన్లు, సబ్బులు, షాంపూలు అంటూ నెలకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సిందే. ఇక ఇంట్లో ఒక వ్యక్తి లాగా ఆ పెంపుడు శునకాన్ని చూసుకుంటారు. ఈ క్రమంలోనే ఎప్పుడైనా ఆ పెంపుడు శునకాలు



ప్రమాదవశాత్తు చనిపోతే.. కుటుంబ సభ్యులు చనిపోయినంతగా బాధపడుతూ ఉంటారు. తాజాగా ఓ మహిళ.. తాను పెంచుకుంటున్న పెంపుడు శునకం తప్పిపోయిందని గుర్తించింది. దాన్ని వెతికి పెట్టిన వారికి రూ.5 లక్షల క్యాష్ ప్రైజ్ ఇస్తానని ప్రకటించింది. అయితే ఆ పెంపు డు శునకాన్ని కొందరు వ్యక్తలు వండుకుని తిన్నారని తెలిసి తట్టుకోలేకపోయింది. చైనాలో జరిగిన ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది.

చైనాలోని షెంజెన్ నగరంలో నివసించే ఓ మహిళ.. తాను మాల్దీవులు టూర్‌కు వెళ్తూ.. ప్రేమగా పెంచుకున్న పెంపుడు శునకం "యీ యీ" ను యానిమల్ కేర్ టేకింగ్ సెంటర్‌లో ఉంచింది. అయితే కేర్ సెంటర్ నుంచి తప్పించుకున్న ఆ కుక్క.. హైవే పైకి పరిగెత్తింది. ఈ క్రమంలోనే రోడ్డుపై నుంచి వెళ్లే ఓ కారు ఢీకొట్టి చనిపోయింది. ఆ సమయంలో ఆ హైవేపై పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బంది.. ఆ చనిపోయిన కుక్కను చూశారు. దాన్ని తమ వాహనంలో తీసుకెళ్లి.. వారు ఉండే ప్రాంతానికి తరలించారు. అనంతరం ఆ చనిపోయిన కుక్కను వండుకుని మొత్తం 8 మంది తిన్నారు.

ఇక మాల్దీవులు నుంచి తిరిగి వచ్చిన తర్వాత తన కుక్క తప్పిపోయిందని గుర్తించిన ఆ మహిళ.. తన శునకాన్ని తెచ్చి ఇచ్చిన వారికి 6800 డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 5 లక్షలు ఇస్తానని తెలిపింది. "యీ యీ" తన కుటుంబ సభ్యులతో సమానంగా పెంచుకున్నానని.. దయచేసి దాన్ని వెతికిపెట్ట మని కోరింది. అయితే ఆ కుక్క చనిపోయిన పుడు.. దాన్ని హైవే పెట్రోలింగ్ సిబ్బంది తీసుకువెళ్లడం చూసిన వారు.. ఈ విషయాన్ని ఆ మహిళకు చెప్పారు. దీంతో సీసీటీవీ ఫుటేజీ చెక్ చేయగా.. అందులో పెట్రోలింగ్ సిబ్బంది కుక్కను తీసుకొని వెళ్లడం కనిపించింది.

అనంతరం పెట్రోలింగ్ అధికారులను విచారణ జరపగా.. రోడ్డు పక్కన పడి ఉన్న కుక్కను తీసుకెళ్లిన విషయం నిజమేనని అంగీకరించారు. అది వీధి కుక్క అని భావించామని.. అప్పటికే చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాతే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు.

అయితే దాన్ని వండుకుని తిన్నట్లు చెప్పడంతో దాని యజమాని షాక్ అయ్యారు. తాను ఎంతో ఇష్టంగా పెంచుకున్న యీ యీ కుక్క ప్రమాదంలో చనిపోవడం.. దాన్ని వండుకుని తినడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఈ ఘటన కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇక ఆ కుక్కను తీసుకెళ్లిన ఇద్దరు పెట్రోలింగ్ సిబ్బంది మాత్రం.. తాము అన్ని రకాల రూల్స్ పాటించినట్లు తెలిపారు. ప్రమాదంలో చనిపోయి రోడ్డుపై పడిపోయిన ఆ కుక్క ఫొటో తీసి.. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు వెల్లడించారు. కుక్క చనిపోవడంతోనే.. వండుకొని తిన్నట్లు హైవే అధికారులు చెప్పారు. అయితే చైనాలో కుక్కలు, పిల్లులను వండుకొని తినే విషయంలో నిషేధం విధించిన మొట్టమొద టి నగరం షెంజన్ కావడం.. తాజా ఘటన కూడా అక్కడే జరగడం గమనార్హం.

# తప్పుదోవ పట్టించేలా పోస్టు..!

అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాన్ మస్క్‌ను భారత్‌లో పెట్టుబడులు పెట్టమని అడిగారా అని అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన మోదీ.. ఆ తర్వాత గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణల గురించి అడిగిన ప్రశ్నకు సైతం సమాధానం చెప్పారు. అయితే మోదీ ఇచ్చిన పూర్తి సమాధానం గురించి ప్రస్తావించకుండా కొందరు సెటైరికల్‌గా పోస్టులు పెడుతున్నారు.

ఫ్రాన్స్ నుంచి నేరుగా అమెరికా పర్యటనకు బయల్దేరి వెళ్లిన ప్రధాని మోదీ.. వాషింగ్టన్ డీసీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో



భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్, మోదీ సమాధానాలు ఇచ్చారు. అయితే అదానీ గురించి మీడియా ప్రతినిధి ఒకరు అడిగిన ప్రశ్నకు మోదీ సరైన సమాధానం ఇవ్వలేదని.. ఇబ్బందిపడ్డాంటూ సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి.

"రిపోర్టర్: అదానీని మీ ప్రధాన మిత్రుడిగా పరిగణిస్తారు, ఆయనపై వచ్చిన నేరారోపణల గురించి మీరు ప్రెసిడెంట్‌తో మాట్లాడారా?

మోదీ: భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం, భారతదేశం వసుధైవ కుటుంబకం అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది, భారతదేశం ఆసియాలో ఉంది ???? ఇది ఖచ్చితంగా అతను ప్రెస్ కాన్ఫరెన్సెస్ ఎప్పుడూ చేయకపోవడానికి కారణం" అనే క్యాప్షన్‌తో రిపోర్టర్ ప్రశ్నకు మోదీ బదులిచ్చిన పీటీఐ వీడియోను రోషన్ రాయ్ షేర్ చేశారు.

యూజర్ క్లెయిమ్ నిజమేనా అని తేల్చడం కోసం సజగ్ టీమ్ దర్యాప్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా యూజర్ పోస్టు చేసిన వీడియోను చూడగా.. అందులో రిపోర్టర్ అడిగిన ప్రశ్న మొత్తం లేదు. కానీ మోదీ మాట్లాడిన భాగం ఉంది. అదానీ గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు మోదీ బదులిస్తూ.. "ముందుగా.. భారత్ ప్రజాస్వామ్య దేశం. వసుధైవ కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తాన్ని మేం ఒకే కుటుంబంగా భావిస్తాం. ప్రతి భారతీయుణ్ని నా వాడిగానే భావిస్తాను. ఇక రెండోది.. అలాంటి వ్యక్తిగత విషయాలపై.. రెండు దేశాలకు చెందిన ముఖ్య నాయకులు కలిసి కూర్చొని మాట్లాడరు" అని ప్రధాని మోదీ బదులివ్వడం కనిపించింది.

నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇందులో 30 నిమిషాల 23 సెకన్ల వద్ద గౌతమ్ అదానీ గురించి ప్రధాని మోదీని రిపోర్టర్ అడిగిన ప్రశ్న కనిపించింది. అందులో ఆసియాలోకెల్లా సంపన్నుల్లో ఒకరైన గౌతమ్ అదానీ కేసు గురించి చర్యలు తీసుకోమని అధ్యక్షుడు ట్రంప్‌ను మీరు అడిగారా అని ప్రధాని మోదీని సదరు రిపోర్టర్ ప్రశ్నించారు. అంతేగానీ మీ కీలక మిత్రుడు అనే మాటను ఆ మీడియా ప్రతినిధి వాడలేదు.

అలాగే మోదీ కూడా భారతదేశం వసుధైక కుటుంబం భావన గురించి చెప్పారే గానీ.. ఇండియా ఆసియాలో ఉందని అనలేదు. సోషల్ మీడియా యూజర్ వెటకారంగా.. మోదీ మాటలను అపహాస్యం చేసే ఉద్దేశంతోనే ఈ కామెంట్ చేశారు. దేశాధినేతలు ఇద్దరు కలిసినప్పుడు.. ఇలాంటి విషయాలు చర్చకు రావనేది మోదీ చెప్పిన ప్రధాన విషయం. ఉద్దేశపూర్వకంగానే ఈ మాటను ప్రస్తావించకుండా.. మోదీ మాటలను వక్రీకరించే ప్రయత్నం చేశారని సజగ్ టీమ్ గుర్తించింది. అదానీ గురించి ప్రధాని మోదీని రిపోర్టర్ ప్రశ్నించడం వాస్తవమే. కానీ దానికి ప్రధాని మోదీ సూటిగానే సమాధానం చెప్పారు. భారతదేశ విలువలు, ప్రపంచమంతా ఒక్కటేననే భారతీయుల ఆలోచన తీరు గురించి చెప్పిన మోదీ.. ఓ వ్యక్తి గురించి వచ్చిన నేరారోపణల అంశం ఇద్దరు దేశాధినేతల భేటీలో చర్చకు రాదని చెప్పారు. అదానీ విషయం చర్చకు రాలేదనే మోదీ చెప్పారు.

**30 నిమిషాల 23 సెకన్ల వద్ద గౌతమ్ అదానీ గురించి ప్రధాని మోదీని రిపోర్టర్ అడిగిన ప్రశ్న కనిపించింది. అందులో ఆసియాలోకెల్లా సంపన్నుల్లో ఒకరైన గౌతమ్ అదానీ కేసు గురించి చర్యలు తీసుకోమని అధ్యక్షుడు ట్రంప్‌ను మీరు అడిగారా అని ప్రధాని మోదీని సదరు రిపోర్టర్ ప్రశ్నించారు. అంతేగానీ మీ కీలక మిత్రుడు అనే మాటను ఆ మీడియా ప్రతినిధి వాడలేదు.**

# ఆలయ ఉత్సవాల్లో ఏనుగుల బీభత్సం..



కేరళలోని కోజికోడ్ జిల్లాలోని మనక్కులంగార ఆలయంలో గురువారం రోజు ఘనంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. అయితే ఈ వేడుకల కోసం మొత్తంగా మూడు ఏనుగులను అక్కడకు తీసుకు రాగా.. అందులో రెండు బీభత్సం సృష్టించాయి. ఆపేందుకు ప్రయత్నించిన జనాలను ఎత్తి పడేశాయి. ఈక్రమంలోనే భయపడిపోయిన భక్తులు పరుగులు పెట్టగా.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 36 మంది గాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీరూ ఓసారి ఈ వీడియోను చూసేయండి.

కేరళ రాష్ట్రంలో జరిగిన ఓ ఆలయ ఉత్సవాల్లో అపశృతి చోటుచేసుకుంది. గుళ్లో జరుగుతున్న జాతర కోసం వందలాది మంది ప్రజలు ఆలయానికి చేరుకున్నారు. అయితే ఈ ఉత్సవాల కోసమే మూడు ఏనుగులను తెప్పించారు ఆలయ నిర్వాహకులు. పూజ సమయంలో ఇందులోని రెండు ఏనుగులు బీభత్సం సృష్టించాయి. మనుషులపైకి దూసుకువెళ్లే ప్రయత్నం చేశాయి. అడ్డుకోబోయిన వారిని ఎత్తి పడేయగా.. అది చూసిన భక్తులు పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట జరగ్గా.. ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా 36 మంది గాయపడ్డారు. ప్రస్తుతం ఈ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ పూర్తి వివారలు మీకోసం.

కేరళ రాష్ట్రం కోజికోడ్ జిల్లాలోని కోలియాండి కురువంగడ్‌లో గల మనక్కులంగారా ఆలయంలో గురువారం రోజు జాతర నిర్వహించారు. ఈ ఉత్సవాల కోసం మూడు ఏనుగులను కూడా తీసుకువచ్చారు ఆలయ నిర్వాహకులు. వీటిని ఆలయంలోని ఓ చోట ఉంచగా.. పూజల నిమిత్తం వందలాది మంది ప్రజలు గుడికి చేరుకున్నారు. ఓవైపు పూజలు జరుగుతుండగానే.. మరోవైపు ఏనుగులు బీభత్సం సృష్టించడం ప్రారంభించాయి. ఒక్కసారిగా పీతాంబరన్, గోకుల్ అనే ఏనుగులు గట్టి గట్టిగా అరుస్తూ.. జనాలపైకి దూసుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాయి. విషయం గుర్తించిన కొందరు జనాలు వాటిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. కానీ అవి మాత్రం మరింతగా రెచ్చిపోయి.. అక్కడున్న వారందరిపై దాడి చేశాయి. ఒక్కొక్కరినీ ఎత్తి పడేశాయి. ఇదంతా చూసిన భక్తులు పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా 36 మంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం గుర్తించిన స్థానికులు గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు. ప్రస్తుతం 21 మంది కోయిలాండి తాలూకా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. మరో 14 మంది కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ఉన్నారు. అయితే వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. మరోవైపు మృతి చెందిన ముగ్గురిలో 68 ఏళ్ల లీల, 66 సంవత్సరాల రాజన్, 65 ఏళ్ల అమ్ముకుట్టి ఉన్నట్లు తెలిపారు. అయితే వీరి మృతదేహాలను కూడా పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందులో ఏనుగులు జనాలను ఎత్తిపడేయడం చాలా క్లియర్‌గా కనిపిస్తోంది. ఇదంతా ఇలా ఉండగా.. నెల రోజుల క్రితమే కేరళలోని మలప్పురం జిల్లా పుతియంగడి ఉత్సవంలోనూ ఏనుగు బీభత్సం సృష్టించింది. ఆ ఘటనలో 17 మందికి పైగా గాయపడ్డారు.

# పి ఫోర్ పథకం సర్వేలో మూల సూత్రాలు మార్పులు చేయాలి ఆర్థికంగా వెనుకపడ్డ కుటుంబాలను కూడా సర్వే చేయాలి సిపిఎం డిమాండ్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు జులై 25 శుక్రవారం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి ఫోర్ పథకం మూల సూత్రాలు ఒకటి తాగునీటి కొళాయిలు ఉండరాదు గ్యాస్ ఉండరాదు బ్యాంకు అకౌంటు ఉండరాదు విద్యుత్తు ఉండరాదు ఈ సౌకర్యాలను పొందని వారు మాత్రమే పి ఫోర్ సర్వేలో గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం సిపిఎం పార్టీ మార్పు చేయాలని డిమాండ్ చేస్తుంది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ నాయకులు బి రాముడు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతము నిరుద్యోగ సమస్య రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నది భూమిలేని పేదలు ఉన్నారు ఇంటి స్థలాలు లేని వారు ఉన్నారు వలస కార్మికులు ఉన్నారు వీరిని బిఫోర్ సర్వేలో గుర్తించి బంగార కుటుంబంలో చేర్చాలని సిపిఎం పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొనుగోలు శక్తి ఎంత శాతం ఉన్నదని గుర్తించాలని అధికారుల చేత సర్వే చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు తక్షణమే కూటమి ప్రభుత్వం చేపట్టిన పి ఫోర్ సర్వేలో మూల సూత్రాలైన మార్పు చేయాలని సవరణలు చేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరుతుంది ఆర్థికంగా వెనుక పడ్డ వారిని నిరుద్యోగ కుటుంబాలను భూమిలేని కుటుంబాలను ఇంటి స్థలం లేని కుటుంబాలను చేతివృత్తుదారుల కుటుంబాలను వలస కుటుంబాలను పి ఫోర్ సర్వేలో అధికారుల చేత సర్వే చేయించాలని సిపిఎం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నది తప్పులు తడక పి ఫోర్ సర్వే పేదలకు అన్యాయం జరుగుతుందని కాబట్టి ప్రభుత్వం చేపట్టే పి ఫోర్ సర్వేలో మూల సూత్రాలను మార్పు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు టైలర్ లక్ష్మన్న కే కృష్ణ షేక్షావలి నరసప్ప రాజు కే నాగరాజు పాల్గొన్నారు



# సుపరిపాలనలో తొలి అడుగు ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం..

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 25 శుక్రవారం శాసనసభ్యులు మరియు పిఏసి సభ్యులు డాక్టర్ బి.వి.జయనాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు ఐదవ వార్డు శివన్ననగర్ 131వ బూత్ నందు ఇంటి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సర కాలంలో ప్రతి ఇంటికి ఎంత లబ్ది చేకూర్చామో తెలియజేస్తూ వార్డులో ఉన్న సమస్యలు కూడ తెలుసుకోవడం జరిగింది..

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వార్డు ఇన్చార్జ్ రంగస్వామి గౌడ్ వార్డు కార్యకర్తలు మిస్కిల్లా హుస్సేన్, మాదుగుండు గోవిందు,మాదుగుండు రాజు, కృష్ణ,తుక్కా వీరేష్, తదితరులు పాల్గొన్నారు..

# చదువుతో జీవితానికి భద్రత



**ఎమ్మిగనూరు :జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



విద్యార్థులు చదువుకోవడం వలన జ్ఞానం, నైపుణ్యాలు సంపాదించడమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతారని ఎమ్మిగనూరు శ్రీ మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సి. మల్లికార్జున, యాపిల్ డయాగ్నోస్టిక్ సెంటర్ అధినేత కె. భీరప్ప, ప్రధానోపాధ్యాయులు డి. నాగన్న పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్, యాపిల్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు విద్యార్థుల జీవితంలో స్థిరత్వాన్ని, భద్రతను అందిస్తుందన్నారు. చదువు వలన ఆలోచన విధానం మెరుగుపడుతుందని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లన్న, ప్రమీల, హాస్పిటల్ మేనేజర్ నరసింహులు, గ్రామ పెద్దలు తమ్మయ్య, మార్లపాటి వెంకటేశ్వర్లు, పైరాజ్యం వెంకటరాముడు, సురేష్ చౌదరి, జగదీశ్ చౌదరి, పైరాజ్యం తిక్కయ్య, కడివెళ్ళ హనుమంతు, వడ్డే మధు, ప్రహ్లాద, చెన్నప్ప, కురువ శంకర్ పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ లు పైరాజ్యం వీరేష్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని రైతు సంఘం డిమాండ్ ఏ ఐ కే ఎస్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




ఎమ్మిగనూరు జులై 25 శుక్రవారం కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న TDP, BJP కూటమి ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ పంట పెట్టుబడి నిధులను తక్షణమే రైతుల అకౌంట్ కి జమ చేసి, ఖరీఫ్ సీజన్ లో పంటలకు అవసరమయ్యే యూరియా ను ఇవ్వాలని, మందుల అంగడిలలో నకిలీ ఎరువులను మరియు కల్తీ విత్తనాలను అరికట్టాలని కోరుతూ శుక్రవారం రోజున AP రైతు సంఘం(AIKS) ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా అనంతరం వ్యవసాయ అధికారి ఏడి కు వినతి: AIKS

## సంజీవ్ నగర్ ప్రాంతం మక్కా మసీద్ కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వినతి: ఏపీ మహిళా సమాఖ్య NFIW



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 25 శుక్రవారం పట్టణంలో సంజీవి నగర్ సమీపంలో ఉన్న మక్కా మసీద్ దగ్గర లో ఉన్న కాలనీవాసులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రోజున ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణి, ఈరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవ్ నగర్ ప్రాంతంలో నీటి కొరత అధికంగా ఉందని గత కొన్ని సంవత్సరాల నుండి ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ కాలనీకి సంబంధించి ఎటువంటి తాగినీటి పైప్ లైన్ లేక బోరు నీళ్లను తాగడం వల్ల అనారోగ్యానికి గురై హాస్పిటల్ పాలవుతున్నారని వారు తెలిపారు.

స్పెషల్ గ్రేడ్ వన్ స్థాయి మున్సిపాలిటీ నీటి సమస్య ఉండడం బాధాకరమని, కానీ ఆ కాలనీ ప్రజలుకు ఎటువంటి సదుపాయాలు లేకపోయినా మున్సిపాలిటీ పనులు చెల్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి తాత్కాలికంగా ఆ కాలనీకి మూడు రోజులకు ఒకసారి తాగినీటి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి కాలనీ ప్రజలను ఆదుకోవాలని వారు తెలిపారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలతో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యకర్తలు రాములమ్మ, రమీజా, షబానా, శ్యామలమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !



పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు. రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగమించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి.

# ప్రత్తి సమగ్ర సస్యరక్షణ

**ప్రత్తిలో పేనుబంక (జీడ) : తేనెవంటి జిగురు పదార్థాన్ని విసర్జిస్తాయి. రైతులు జాగ్రత్త**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జులై 25 శుక్రవారం తేనే పదార్థంపై నల్లని బూజు వ్యాపించి మొక్క అంత నల్లకప్పు చేస్తుంది. పేనుబంక తీవ్రాత ఎక్కువగా ఉన్నప్పుడు మొగ్గలు రాలిపోవట ఓ, కొత్తగా మొగ్గలు ఏర్పడక పోవడం వలన దిగుబడి తగ్గుతుంది. పేను బంక నివారణ గురించి యెమ్మిగనూరు %ada% మహమ్మద్ ఖాద్రి మరియు యెమ్మిగనూరు మండల వ్యవసాయ అధికారి శివ శంకర్ తెలిపారునివారణ:

1. ఎకరాకు 10 పసుపు రంగు అట్టలు పెట్టుకోవాలి. 2. వేపనూనే 5 మి.లి/ లీ నీటికి పిచికారీ చేసుకోవాలి. 3. ఇమడాక్లోప్రిడ్ ఏ 0.5 మి.లి/ లీ నీటికి కలిపిపిచికారీ చేసుకోవాలి. మదిరేపల్లి శివ శంకర్. మండల వ్యవసాయ అధికారి. ఎమ్మిగనూరు.









# జలుబు, ఫ్లూ తగ్గించే.. యోగాసనాలు ఇవే..!









వానాకాలం అంటే చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. అయితే, వర్షాకాలం వ్యాధుల కాలం అంటుంటారు. ఈ సీజన్‌లో అనారోగ్యాలూ ఎక్కువగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతుంటారు. నిజానికి, ఈ కాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో అనారోగ్యాల ఎక్కువగా ఎటాక్ చేస్తూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం పొందడానికి హెర్బల్ డ్రింక్స్ తీసుకోవడం, ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన పీల్చడం, సూప్స్ తాగడం వంటి ఇంటి చిట్కాలను ఫాలో అవుతూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి త్వరగా బయటపడటానికి యోగాసనాలు ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. బాలాసనం వేయడానికి ముందుగా చాప మీద మోకాళ్లపై కూర్చోవాలి. ఆ తర్వాత పాదాలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. దీన్ని వజ్రాసనం అంటారు. తరువాత నుదురు భాగం నేలకు తగిలేలా ముందుకు వంగాలి. తర్వాత రెండు చేతులను ముందుకు పూర్తిగా చాపాలి. అలా ఉండి నెమ్మదిగా శ్వాస తీసుకోవడం, వదలడం చేయాలి. శరీరాన్ని పూర్తిగా విశ్రాంతి తీసుకోనివ్వాలి. శ్వాస మీద ఏకాగ్రత పెట్టి, శరీరం, మనస్సు ఫ్రీ చేసుకోవాలి. ఈ భంగిమలో కనీసం 30 సెకన్ల పాటు ఉండాలి.

ఉష్ట్రాసనం.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా.. మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. కనీసం 20 క్షణాలు ఉండగలిగితే మంచిది. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి. హలాసనం.. హలాసనం వేయడానికి ముందుగా మ్యాట్‌పై పడుకుని నేలపై చేతులను సమాంతరంగా చాపాలి. ఇప్పుడు నడుము కింది భాగాన్ని మెల్లిగా పైకి లేపుతూ తలకు పై భాగంలో కాళ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. ఈ భంగిమలో కనీసం 10 సెకన్లు ఉండి.. సాధారణ స్థితికి రండి. భుజంగాసనం.. భుజంగాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకొని శరీరం మొత్తాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. రెండు పాదాల వేళ్లు, మడమలు తాకేలా చూసుకోవాలి. అరచేతులను ఛాతీ పక్కలకు తీసుకొచ్చి, నేలకు ఆనించాలి. శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా తల, ఛాతీని పైకి లేపాలి. మోచేతులు నేలకు ఆని ఉండేలా చూసుకోవాలి. కొద్దిసేపయ్యాక శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి.

# ఫ్రెండ్స్‌లా ఎలా ఉండాలో చెప్పిన అత్తలు..!





చాలామంది అత్తాకోడళ్ల మధ్య.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. కోడలు తన కొడుకును ఎక్కడ కొంగున కట్టేసుకుంటుందనే భయం అత్తది, అత్తగా తనపై పెత్తనం చెలాయిస్తుందన్న ఆందోళన కోడలిది. వీళ్లిద్దరి మధ్య ఎప్పుడూ కోల్డ్ వార్ జరుగుతూనే ఉంటుంది. కొందరి ఇళ్లల్లో ఈ ఇద్దరి మధ్య పెద్ద.. పెద్ద యుద్ధాలే జరిగిపోతాయ్. కష్టమైన, క్లిష్టమైన కోడళ్లతో ఎలా మెలగాలో.. అత్తలు మనతో పంచుకున్నారు.

వేరేగా ఉండమన్నా.. నా కొడుకుది లవ్ మ్యారేజ్. అతను వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు.. కాబట్టి మా సిద్ధాంతాలు, సంస్కృతులు చాలా భిన్నంగా ఉంటాయి. నేను, నా కొడలిని కూతురుగానే భావించాను.. ఎందుకంటే నాకు ఇద్దరు కొడుకులు, నాకు అమ్మాయిలు లేరు. మా ఇంటికి ఒక అమ్మాయి రావడం చాలా సంతోషంగా అనిపించింది. కానీ నాకు స్వార్థపూరిత, ఇమ్‌మెచ్యూర్ కోడలు దొరికిందని కొన్ని రోజుల్లోనే అర్థమైంది. తన చాలా తప్పులు చేసేది, అవి తప్పులని మా అబ్బాయికి కూడా తెలుసు. కానీ, తనను ఏమి అనేవాడు కాదు. ఒక రోజు నాకు, మా కోడలికి పెద్ద గొడవ జరిగింది. ఆ గొడవ ఎంతకు దారి తీసిందంటే.. మా అబ్బాయిని వేరేగా ఉండమని చెప్పేంతగా. తనను వేరే కాపురం వెళ్లమనడం చాలా బాధగా అనిపించింది. కానీ ఇది ఒక్కటే మార్గం. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచాయి. మా అబ్బాయి పెళ్లి అయ్యి 7 ఏళ్లు అయింది. ఇప్పుడు మేము చాలా ఫ్రెండ్లీగా ఉంటున్నాం.

టిట్ ఫర్ టాట్.. మొదట్లో నా కోడలు, నేను చాలా ఫ్రెండ్లీగా ఉండేవాళ్లం. తను నాతో చాలా మంచిగా ప్రవర్తించేది.. రాను రాను తన అసలు రంగు చూపించడం మొదలుపెట్టింది. మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు.. దీంతో నేను తను ఎలా యాక్ట్ చేస్తుందో, నేను అలాగే నటించడం స్టార్ట్ చేసేతత. రెండు వారాల తర్వతా.. తను తిరిగి ట్రాక్‌లోకి వచ్చింది


మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు..

కూతురిలా చూసుకోవాలి.. కోడలితో అంత ఈజీ కాదని నా ఫ్రెండ్స్ నన్ను హెచ్చరించే వాళ్లు. కానీ, నేను కోడలితో చాలా సంతోషంగా ఉన్నాను. నా కోడలిని నేను కూతురిలా చూసుకుంటా, తను కూడా నాతో ఫ్రెండ్లీగా ఉంటుంది. తను మాతో చాలా హ్యాపీగా ఉంటుంది. చిన్నచిన్న తగాదాలను, సమస్యలను వెంటనే పరిష్కరిస్తుంది. ఇంటి ఆనందానికి సంబంధించిన అంశాలను చూసుకుంటుంది.

తప్పుగా అర్థం చేసుకున్నా.. నా కోడలు ఇంటికి వచ్చిన తర్వాత మా అమ్మాయి, నా భర్త, మా మామగారు కూడా తన పార్టీకి మారిపోయారు. ఆమె ఏమి చేసినా తెగ పొగిడేవారు, తన వంటను ఎంతో మెచ్చుకునేవారు.. నా వంట కంటే కూడా బాగుందని పొగడ్తలతో ముంచేసేవారు. నాక చాలా అసూయగా అనిపించింది. రెండుమూడేళ్లు నేను ఆమెను అసహ్యించుకున్నాను. ఆ తర్వాత.. నా తప్పు నాకు తెలిసొచ్చింది. నేను ఆమెతో పోటీ పడటం మానేయాలని నిర్ణయించుకున్నాను. ఈ మార్పు మా బంధాన్ని బలపరిచింది. నా ఒత్తిడి దూరం అయ్యింది, నేను రిలాక్స్ అయ్యాను. ఇప్పుడు మేమిద్దరం తల్లీకూతుర్లులా మారిపోయాం.

కౌన్సెలింగ్ వెళ్లాం.. మొదట్లో నాకు, నా కోడలికి అంతగా పడేది కాదు. నాకు ఇంట్లో నెగిటివిటీ ఉండటం ఇష్టం ఉండదు. నేను సమస్య పరిష్కారం కోసం గూగుల్ చేశాను. నేను ఆమెతో కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. దీనికి ఆమె కూడా ఒప్పుకుంది. మేమిద్దరం కలిసి కౌన్సెలింగ్ సెషన్‌లకు వెళ్లాం. ఇప్పుడు మా మధ్య బంధం చాలా అందంగా మారింది. మా మధ్య అపార్థాలు తొలగాయి. ఇప్పుడు నేను, నా కోడలు చాలా హ్యాపీగా ఉంటున్నాం.

# కాఫీ ఇలా తాగితే బరువు తగ్గుతారట..








బరువు తగ్గడానికి చాలామంది ట్రై చేస్తారు. కానీ, హెల్దీ వేలో ఉంటే ఇంకా బావుంటుంది. అలాంటి ఓ హెల్దీ వెయిట్‌లాస్ డ్రింక్ చూద్దాం. బటర్ కాఫీ, బుల్లెట్ ప్రూఫ్ కాఫీలు. వెయిట్‌లాస్ డ్రింక్స్‌లో ఇవి ఒకటి. ఇలాంటి డ్రింక్స్ మీరు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలాంటి డ్రింక్స్‌లోబ్రకోలీ కాఫీ కూడా ఒకటి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారట. మరి ఇది ఎలా తయారుచేస్తారు..

బ్రకోలీలో పోషకాలు.. బ్రకోలీలో ఫైబర్, విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో పీచుపదార్థం బాడీలోని కొవ్వుని కరిగించి బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిని కాఫీ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, పొటాషియం, కార్బోహైడ్రేట్స్, ఫైబర్స్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్‌లు ఉంటాయి. బెనిఫిట్స్.. బ్రోకలీలోని కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలని తగ్గించి మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో ఉండే యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌ని తగ్గిస్తుంది. బ్రకోలీని గుండె జబ్బులు, క్యాన్సర్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.



డ్రైఫ్రూట్స్ తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని అందరికీ తెలుసు. డ్రైఫ్రూట్స్ తినడం వల్ల కలిగే బెనిఫిట్స్‌తో వాటిని

# నానబెట్టి తింటే సమస్యలు దూరం







తీసుకుంటారు. ఫిగ్స్‌ని తీసుకోవడం వల్ల చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ పండ్లలో మనకి అవసమయ్యే ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. అవేంటంటే..

సంతానోత్పత్తి.. ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యల్ని దూరం చేయడంలో అంజీర్ పండ్లు హెల్ప్ చేస్తాయి. ఇందులో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల హార్మోన్ల మార్పులకి చాలా మంచిది.


మలబద్ధకం.. మలబద్ధకం నుంచి రిలీఫ్ పొందడంలో ఫిగ్స్ హెల్ప్ చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లని తీసుకుని ఆ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది. ఫిగ్స్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అంతే కాదు, వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం కూడా దూరమవుతుంది.


షుగర్ కంట్రోల్.. అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

చర్మానికి మంచిది.. అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే తిని, ఆ నీటిని తాగితే బాడీలోని టాక్సిన్స్ దూరమవుతాయి. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. మన చర్మ సమస్యల్ని చాలా వరకూ దూరం చేస్తుంది. దీంతో మీ అందం పెరుగుతుంది. బరువు తగ్గడానికి.. చాలా మంది బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారు ఈ పండ్లని తినడం మంచిది. ఫైబర్ పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లని తినడం వల్ల బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. అయితే, సరైన మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం కూడా ఉంది.

# ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా..?







ప్రపంచ జనాభాతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెల్‌ఫోన్‌ల సంఖ్యే ఎక్కువంట. అంతలా పెరిగిపోయింది ఫోన్ వాడకం. ఫోన్ వచ్చిన కొత్తలో.. కేవలం మాట్లాడుకోవడం కోసమే వాడేవారు. మరి ఇప్పుడు.. బ్యాంక్ లవాదేవీలు, షాపింగ్, సినిమాలు చూడటం, ఫోటోలు, వీడియోలు తీయడం ఇలా దాదాపు అన్ని పనులు ఫోన్‌తోనే జరిగిపోతున్నాయి. అయితే చాలామందికి ఫోన్ వాడకంలో కంట్రోల్‌లో ఉండదు. పొద్దున లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకూ ఫోన్ వాడుతూనే ఉంటారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్నవారితో అవసరమే ఉండదు. అసలు చుట్టూ ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు. ఇలా విచ్చలవిడిగా ఫోన్ వాడితే.. అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కళ్లు అలసిపోతాయ్.. ఫోన్ ముందేసుకుని.. గంటల గంటలు గడిపేతే.. కళ్లు అలసిపోతాయ్. అదే పనిగా డిజిటల్ స్క్రీన్ చూడటం వల్ల కళ్లు పొడిబారడం, అస్పష్టమైన దృష్టి, తలనొప్పి, అలసట వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఫోన్ అతిగా వాడితే.. దృష్టి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఫోన్ పక్కన పెట్టుకుని పడుకుంటున్నారా.. అయితే వెరీ రిస్క్..

నిద్రలేమి.. ఫోన్ అతిగా వాడితే.. నిద్రలేమి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. నిద్రలేమి అనేక తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది.

మెడ, వెన్నునొప్పి..రోజంతా ఫోన్ వాడితే.. మెడ, వెన్నెముక ఎక్కువ సేపు వంగే ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వెన్నెముక సమస్యలతో పాటు మెడ, వెన్నునొప్పికి కారణమవుతుంది.

సెల్‌ఫోన్ ఎల్బో.. చేతిలో సెల్‌ఫోన్‌ను వాడుతుంటే సెల్‌ఫోన్ ఎల్బో వచ్చే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ మాట్లాడేటప్పుడు చేతిని మలుస్తూ ఉంటారు. ఎక్కువగా వాడినప్పుడు కూడా చేతిని ఒకే కోణంలో ఉంచుతుంటారు. దీని వల్ల మోచేయి దగ్గర ఉండే అల్నార్ నరం ఒత్తిడికి గురౌతుంది. దీంతో చేతికి తిమ్మిర్లు వస్తుంటాయి. మణికట్టు నుంచి మొదలు మోచేయి వరకూ నరం నొప్పి వస్తుంది. దీని నుంచి తప్పించుకోవాలంటే ఫోన్ మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం ఒకే చేతితో పట్టుకోకూడదు.

వేళ్ల నొప్పి.. ఫోన్‌లో ఎక్కువసేపు టైప్ చేయడం, స్వైప్ చేయడం, పట్టుకోవడం వల్ల మన మణికట్టు, వేళ్లు, బ్రొటనవేళ్లలో స్నాయువు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ వంటి రిపీట్ స్ట్రెయిన్ ఇంజరీస్ ఏర్పడవచ్చు.

మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది.. పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి ఫోన్‌లో వెతుకుతూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, (తప్పిపోతాననే భయం) వంటి సమస్యలు ఎదురవుతాయి. మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం, నిరంతరం ప్లగ్ ఇన్ చేయడం మన మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

# ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు గుడ్‌న్యూస్ సర్కార్..



తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. వివిధ శాఖల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి శుభవార్త అందిస్తోంది. ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 12,055 మంది కాంట్రాక్టు, ఫిక్స్డ్ టెన్యూర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసును వచ్చే మార్చి 31, 2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కీలక నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాల్లో, వివిధ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఈ సిబ్బందికి ఎంతో ఊరట కలిగించింది. గత మార్చి 31, 2025తో వీరి సర్వీసు గడువు ముగియగా, ఇప్పుడు ఏప్రిల్ 1, 2025 నుండి వచ్చే మార్చి 31, 2026 వరకు పొడిగించేందుకు ప్రభుత్వం ఆమోదించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ పంపిన సిఫార్సులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని.. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

**వైద్య శాఖలోనూ ఇదే తరహాలో..**

కేవలం పంచాయతీరాజ్ శాఖకే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రభుత్వం ఇంతకుముందు వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సర్వీసును కూడా పొడిగించింది. ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న సిబ్బందికి భద్రత కల్పించడం ద్వారా వైద్య సేవలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంలో.. ముఖ్యంగా కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ఈ సిబ్బంది అద్భుత సేవలు అందించారు. వారి సేవలను గుర్తించి.. పని భద్రతను కల్పించాలనే ఉద్దేశంతో వైద్య శాఖలోని ఒప్పంద ఉద్యోగుల సర్వీసును పొడిగించారు.

పంచాయతీరాజ్, వైద్య శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు పొడిగింపు నిర్ణయం ప్రభుత్వ విధానంలో ఒక స్పష్టమైన పోలికను చూపుతుంది. ఈ రెండు నిర్ణయాలు కూడా ఉద్యోగ భద్రతను కల్పించడం, ప్రభుత్వ కార్యక్రమాలకు నిరంతరాయంగా సేవలను అందించడం లక్ష్యంగా చేసుకున్నాయి. రెండు సందర్భాల్లోనూ, కాంట్రాక్ట్ వ్యవధి ముగియనున్న నేపథ్యంలో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం గుర్తించి సానుకూలంగా స్పందించింది.

పంచాయతీరాజ్ శాఖలో కేంద్ర పథకాల అమలుకు, వైద్య శాఖలో ప్రజారోగ్య సేవలకు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండటం అత్యవసరం. ఈ పొడిగింపులు ఆయా రంగాల్లోని సేవలకు ఆటంకం కలగకుండా చూస్తాయి. ఈ నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థికంగా ఒక స్థిరత్వాన్ని, మానసిక ప్రశాంతతను అందిస్తాయి.

ఈ పొడిగింపులు తాత్కాలిక ఊరటను ఇస్తున్నప్పటికీ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపితే బాగుంటుందనేది ఉద్యోగ సంఘాల డిమాండ్. మొత్తంగా.. ఈ నిర్ణయాలు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు, ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా వివిధ విభాగాల్లో పని చేస్తున్న వీరు.. ఎప్పుడెప్పుడు తమ ఉద్యోగాలు ఉంటాయో.. పోతాయో అని మదనపడే వారికి భారీ ఊరట అని చెప్పవచ్చు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లు.. తస్మాత్ జాగ్రత్త

తెలంగాణ: డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో మోసాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్‌లో రూ.83 లక్షలు కాజేసిన బొమ్మిడిశెట్టి హరిబాబును జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. తాను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేశానని నమ్మబలికి.. 83 మంది నుంచి రూ.లక్ష చొప్పున వసూలు చేశాడు. ఆ డబ్బుతో ఇల్లు కట్టినట్టు గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం పేదలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్న సంగతి తెలిసింది. పేదలు ఇండ్లు నిర్మించుకోవటానికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తోంది. అయితే ఈ ఇండ్ల కోసం గ్రామాల్లో కొందరు పైరవీలు చేస్తున్నారు. అర్హతలు లేకున్నా.. ఇండ్ల మంజూరు కోసం అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. ఇదే అదనుగా మధ్యలో దళారులు ఎంటర్ అవుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని కమీషన్ తీసుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో పాటు పలు ప్రాంతాల్లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు పేదలకు పంపిణీ చేయలేదు. దీంతో కొందరు కేటుగాళ్లు ఆ ఇండ్లను ఇప్పిస్తామని అందినకాడికి దోచుకుంటున్నారు. తాజాగా.. హైదరాబాద్ నగరంలో రెండు పడక గదుల ఇళ్లు ఇప్పిస్తానని నమ్మించి రూ.83 లక్షలు వసూలు చేసిన కేటుగాడిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. తాను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్నానని నమ్మబలికి, 83 మంది నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. లక్ష చొప్పున ఈ మోసానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ మండలం రెడ్డినగర్‌కాలనీకి చెందిన బొమ్మిడిశెట్టి హరిబాబు అనే వ్యక్తి గతంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వ్యక్తిగత సహాయకుడిగా పనిచేశాడు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లు ఇప్పిస్తానని, అందుకు రూ.లక్ష కమీషన్‌గా ఇవ్వాలని బాధితులను నమ్మించాడు.

జీడిమెట్లకు చెందిన తైలం రమేశ్, హరిబాబును నమ్మి రూ.లక్ష ఇచ్చాడు. అయితే డబ్బులిచ్చి నెలలు గడుస్తున్నా అర్హుల జాబితాలో తన పేరు రాకపోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించి జీడిమెట్ల పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ నెల 14న కేసు నమోదు చేశారు. తనతో పాటు మరో 83 మంది నుంచి రూ.83 లక్షలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో హరిబాబుతో పాటు గడ్డం శ్రీధర్ అనే వ్యక్తి కూడా డబ్బు వసూలు చేసినట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు.

# రైతాంగానికి కేంద్రం శుభవార్త..



తెలంగాణ: రైతులకు కేంద్రం భారీ శుభవార్త చెప్పింది! రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు, 20 వేల వ్యవసాయ పంపులను మంజూరు చేసింది. పీఎం కుసుమ్ యోజన పథకంలో భాగంగా వీటిని కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సౌరశక్తిని సరిగా వినియోగించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఈ పథకం ద్వారా రైతులు తమ భూముల్లోనే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. పెట్టుబడి సాయం కింద ఎకరానికి ఇంతని ఆర్థిక సాయం అందించడమే కాక.. పంటలకు మద్దతు ధర కల్పించడం.. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడానికి పంటల బీమా పథకం అమలు చేస్తున్నాయి. వీటితో పాటుగా వ్యవసాయంలో అత్యాధునిక పనిముట్ల వినియోగాన్ని.. అధునాతన పంటల సాగును ప్రోత్సాహించడానికి అనేక పథకాలను తీసుకు వచ్చాయి. అలానే రైతన్నలకు ప్రత్యేకంగా లోన్లు మంజూరు చేస్తున్నాయి. సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నాయి. ఇలా అన్నదాతల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా తెలంగాణ రైతులకు భారీ శుభవార్త చెప్పింది. ఆ వివరాలు..

కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రైతులకు భారీ శుభవార్త చెప్పింది. రాష్ట్రానికి 450 మెగావాట్ల కొత్త సోలార్ ప్లాంట్లు, 20 వేల సోలార్ వ్యవసాయ పంపులు మంజూరు చేసినట్టు కేంద్ర గనుల, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి కుసుమ్ యోజన పథకంలో భాగంగా వీటిని మంజూరు చేశారని చెప్పుకొచ్చారు. ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. అలానే తెలంగాణ సర్కార్ సౌరశక్తి సామర్థ్యాన్ని సరిగా వినియోగించుకోవడం లేదని విమర్శించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకంలో భాగంగా తెలంగాణ రైతాంగం కోసం రాష్ట్రానికి అదనంగా 450 మెగావాట్ల డీసెంట్రలైజ్డ్ గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ పవర్ ప్లాంట్లకు ఆమోదం తెలిపింది. అలానే తెలంగాణలోని అన్నదాతల కోసం కేంద్రం ప్రభుత్వం 20 వేల సోలార్ పంపుసెట్లను కూడా మంజూరు చేసింది. ఇందుకుగాను కేంద్ర పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పీఎం కుసుమ్ పథకం 2026 వరకు అమల్లో ఉంటుంది. దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరుతున్నాను' అని చెప్పుకొచ్చారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణకు అపారమైన సౌరశక్తి ఉందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి సరైన దిశలో వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకువచ్చిన పీఎం కుసుమ్ పథకం.. 2026తో ముగుస్తుంది. అయితే ఇప్పటివరకు తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో దీని అమలు శూన్యంగా ఉంది. ప్రభుత్వం ఇకనైనా ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాను. పీఎం కుసుమ్ పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నది నూటికి నూరు శాతం నిజం' అంటూ విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన పీఎం కుసుమ్ స్కీమ్ ద్వారా అన్నదాతలు తమ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని వ్యవసాయ పంపులకు స్వయంగా కరెంట్‌ని ఉత్పత్తి చేసుకోవచ్చు. అలానే మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించి అదనపు ఆదాయ వనరుగా కూడా మార్చుకోవచ్చు. దీని ద్వారా డీజిల్ ఆధారిత పంపుల నుంచి విముక్తి లభిస్తుంది. పర్యావరణానికి మేలు చేకూరుతుంది అని మోదీ పీఎం కుసుమ్ పథకం ప్రారంభం సందర్భంగా చెప్పుకొచ్చారు.

# వరంగల్‌కి పంద్రాగస్టు కానుక..



తెలంగాణ: అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. వరంగల్‌ని తెలంగాణకు రెండో రాజధానిగా మార్చాలని భావిస్తోన్న రేవంత్ సర్కార్.. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తుంది. దీనిలో భాగంగా వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే జిల్లాలో మామునూరు ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ వంటి పథకాల కోసం రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓరుగల్లుకు ప్రత్యేక బహుమానం ఇచ్చేందుకు సర్కార్ రెడీ అవుతోంది. పంద్రాగస్టు సందర్భంగా ఓరుగల్లుకి ప్రభుత్వం ప్రత్యేక గిఫ్ట్ ఇవ్వనుంది. అది ఏంటంటే.. ఈ ఏడాది ఆగస్టు 15న వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించనున్నారు. ఈమేరకు తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్‌రంజన్.. వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి ఆమోదం తెలిపారు. ఓరుగల్లులో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి తాత్కాలిక బిల్డింగ్‌ను కేటాయించడమే కాక.. అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ.. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు జయేశ్‌రంజన్‌కు విన్నవించారు. వారి ప్రతిపాదనకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు బుధవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలోని ఆఫీస్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కడియం, నాయిని రాజేందర్‌లు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జయేశ్‌రంజన్‌తో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇందుకోసం రేవంత్ సర్కార్.. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఎన్‌హెచ్-163ని ఆనుకుని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చేందుకు హామీ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేల విన్నపంపై స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ ఆగస్టు 15న స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రేవంత్ ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈక్రమంలోనే జిల్లాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేం దుకు సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం ఆమోదం తెలిపారు. దీంతో పాటు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కూడా పచ్చజెండా ఊపారు. క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం హనుమ కొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల దగ్గర 50 ఎకరాలు అనువుగా ఉంటుందని ఎమ్మెల్యేలు.. సీఎం రేవంత్‌కు వివరించారు. అలానే జిల్లా నుంచి.. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులున్నారని ఎమ్మెల్యేలు సీఎంకు తెలిపారు. ప్రస్తుతం హనుమ కొండలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉందని.. అయితే ఇక్కడ అనేక మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడంతో.. రేవంత్ అందుకు ఆమోదం తెలిపారు.

# ఎగతాళి చేసినా అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైంది



తెలంగాణ: ఉచిత ప్రయాణం తర్వాత బస్సుల్లో మహిళల ఆక్యుపెన్సీ 35 శాతం నుంచి 60 శాతానికి పెరిగిందని అన్నారు. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి మూతపడే పరిస్థితిలో ఉన్న ఆర్టీసీకి.. 200 కోట్ల జీరో టికెట్లతో ప్రాణం పోసిన ఉద్యోగులు, సిబ్బంది, కార్మికు లకు సీఎం అభినంద నలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ.. ఒక్క పథకం మాత్రం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అందించటం ద్వారా మహిళలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, సంస్థకు కూడా పునర్వై భవం తీసుకొచ్చిందని ట్వీట్ చేశారు. కొంత మంది ఈ పథకాన్ని ఎగతాళి చేసినప్పటికీ.. ఇది ఆడబిడ్డల జీవితాల్లో ఆనందాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య 35 శాతం నుంచి 60 శాతానికి పెరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా పేద మహిళలు చిన్న పాటి ఆరోగ్య సమస్యలకు సైతం చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్ళే వారి సంఖ్య 31 శాతం పెరిగిందని, ఇది వారి ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ వివరాలను ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు స్వయంగా తెలియ జేయడం తనకు ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రారంభమయ్యే నాటికి, ఆర్టీసీ పూర్తిగా మూతపడే పరిస్థితి ఏర్పడిందని, పేదవాడి ప్రగతి రథచక్రం చరిత్ర పుటల్లోకి జారిపోతుందనే అపనమ్మకం నెలకొం దని సీఎం గుర్తు చేసుకున్నారు. అటువంటి క్లిష్ట పరిస్థితుల నుండి నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు అండగా నిలబడి, ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు ముఖ్యమంత్రి శుభాకాం క్షలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ యాజమాన్యానికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తు లోనూ కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పథకం మహిళా సాధి కారతకు, ప్రజారోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడటంతో పాటు, ఆర్టీసీకి కొత్త ఊపిరినిచ్చిందని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ లోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. జీరో టికెట్ తీసు కోవటం ద్వారా సిటీ ఆర్డినర్, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు.

# భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం



తెలంగాణ: కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం 21 అడుగులకు చేరగా.. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం మునిగిపోయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఈరోజు (గురువారం) ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరుగుదలతో పాటు, రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు.

గోదావరిలో నీటిమట్టం పెరగడంతో భద్రాచలం దిగువన ఉన్న దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. పర్ణశాల వద్ద సీత వాగులోకి నీరు చేరడంతో, పర్యాటకుల భద్రత దృష్ట్యా నార చీరల ప్రాంతానికి సందర్శకులను నిలిపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం ఇదే స్థాయిలో కొనసాగితే, గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఇక రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల వల్ల పలు జిల్లాలు ప్రభావితమయ్యాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాజధాని హైదరాబాద్‌లోనూ రోజంతా వర్షం పడుతూనే ఉంది, దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి, రోడ్లపై నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ములుగు జిల్లా వెంకటాపురంలో ఏకంగా 46.9 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వర్షాల కారణంగా పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లడంతో అనేకచోట్ల రోడ్లు తెగిపోయాయి, వరిపొలాలు నీట మునిగాయి. కరీంనగర్‌లోని కొన్ని కాలనీల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి గురువారం నాటికి అల్పపీడనంగా మారిందని, దీని ప్రభావంతో మరో మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

# ఇంకా ఎన్నికలు రాలేదు.. అప్పుడే తెలంగాణాలో..

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. మెదక్ జిల్లాలోని పలుగుగడ్డ గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటంతో ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీ కోసం..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. హైకోర్టు తీర్పు మేరకు సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కోర్టు ఇచ్చిన గడువులో ఇప్పటికే నెల రోజులు పూర్తయ్యాయి. ఎన్నికల నిర్వహణకు మరో రెండు నెలల సమయం మాత్రమే ఉంది. దీంతో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వేగంగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే జిల్లా యంత్రాంగాం ఎన్నికల నిర్వహణకు సంబంధించి శరవేగంగా ఏర్పాట్లు చేస్తుంది.

ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిందిగా పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. త్వరలోనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ఇంకా సర్పంచ్ ఎన్నికలు రానే లేదు.. అప్పుడే తెలంగాణలోని ఓ గ్రామంలో మాత్రం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ వివరాలు.. తెలంగాణాలో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రాష్ట్రంలోని ఓ గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. మెదక్ జిల్లా జగదేవ్‌పూర్ మండలం పలుగుగడ్డ గ్రామంలో ఇది చోటు చేసుకుంది. గ్రామస్తులు.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే తమ గ్రామానికి సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నర్ర కనకయ్యను సర్పంచ్‌గా..



రాజ్‌కుమార్ అనే వ్యక్తిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నట్టు గ్రామస్తులు ప్రకటించారు. సర్పంచ్‌గా ఎన్నికైన కనకయ్య.. గ్రామంలో ఆలయం నిర్మించేందుకు తన స్వంత భూమిని ఇస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇలా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వల్ల అభ్యర్థులకు ఎన్నికల వ్యయం తప్పుతుందని అంటున్నారు.

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం కొత్త ఓటరు జాబితాను తయారు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. ఈసారి రాష్ట్రంలో పంచాయతీలు, వార్డుల సంఖ్య మరింత పెరగటంతో పూర్తిస్థాయి పక్కా సమాచారంతో ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు అధికారులు తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఇక తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్ అంశం ప్రధాన అడ్డంకిగా ఉంది. రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపి.. తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్రపతి అనుమతి కోసం పంపింది. బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం ఆర్డినెన్స్ గవర్నర్ వద్దకు చేరుకోగా.. దానిపై ఆయన న్యాయ సలహా కోరారు. ఇది ఓ కొలిక్కి వస్తే.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది.

# పెద్దిరెడ్డిని అందుకే కలిశా..



తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి కలిసి ఉన్న వీడియో ఇటీవల ఒకటి వైరల్ అవుతోంది. దీనిపై కొలికపూడి శ్రీనివాసరావు క్లారిటీ ఇచ్చారు. అలాగే ఈ విషయాన్ని సీఎం చంద్రబాబుకు కూడా వివరించానని తెలిపారు. అసలు ఆరోజు ఏం జరిగిందో చెప్పుకొచ్చారు. పాత వీడియోను తీసుకొచ్చి ఇప్పుడు వైరల్ చేస్తున్నారని.. ఎవరెంత తప్పుడు ప్రచారం చేసినా తానేంటో తిరువూరు నియోజకవర్గ ప్రజలు, సీఎం చంద్రబాబుకు తెలుసన్నారు. పెద్దిరెడ్డిని కలిసిన తర్వాత తాను ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కలిసినట్లు చెప్పుకొచ్చారు.

# వాతావరణశాఖ హెచ్చరిక



**ఆంధ్రప్రదేశ్:** వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ ఇచ్చింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. గోదావరికి వరద పోటెత్తే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండొచ్చు. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని అలర్ట్ చేసింది వాతావరణశాఖ.'ఉత్తర బంగాళాఖాతంలో ఇవాళ అల్పపీడనం ఏర్పడింది.. ఇది రాబోయే 24గంటల్లో బలపడే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. ఈ అల్పపీడనం తదుపరి 48గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాల వైపు కదిలే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇవాళ ఉత్తరాంధ్రలో జిల్లాలతో పాటుగా కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. రాయలసీమలో మోస్తరు వానలు కురుస్తున్నాయి.

అల్పపీడనానికి తోడు అరేబియా సముద్రం నుంచి తెలుగు రాష్ట్రాలు సహా మరో మూడు రాష్ట్రాల మీదుగా బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగుతోందని వాతావరణశాఖ తెలిపింది. ఈ ప్రభావంతో నేటి నుంచి ఈ నెల 28 వరకు కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే ఉత్తర కోస్తా వెంట బలమైన గాలులు వీచే అవకాశం ఉందంటున్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని.. మత్స్యకారులు ఆదివారం వరకు వేటకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉండేవాళ్లను అప్రమత్తం చేశారు. బుధవారం ఏపీలోని పలు జిల్లాల్లో భారీ భారీ వర్షాలు పడ్డాయి. ఏలూరు జిల్లా వేలేరుపాడులో 52.4 మిల్లీమీటర్లు, ఎన్టీఆర్ జిల్లా పాలేరు బ్రిడ్జిలో 51.8, నందిగామలో 48.4, ఏలూరు జిల్లా భీమడోలు 47.8, అనకాపల్లి జిల్లా చోడవరంలో 42, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో 30, ఎన్టీఆర్ జిల్లా ప్రకాశం బ్యారేజీ 29, పల్నాడు జిల్లా అచ్చంపేట 29, శ్రీకాకుళం జిల్లా సోంపేట 29 మిల్లీ మీటర్ల వర్షపాంత నమోదైంది.

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద నీరు పోటెత్తింది. ఏలూరు జిల్లాలో గోదావరి వరద తీవ్రత కనిపిస్తోంది.. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన స్పిల్‌వే దగ్గర నీటిమట్ట దాదాపు 28 మీటర్ల వరకు ఉంది.. ఈ వరద నీరు గోదావరిలోకి వచ్చి చేరుతోంది. లంక గ్రామాల ప్రజలతో పాటుగా లోతట్టు ప్రాంతాల ప్రజల్ని ముందుగానే అలర్ట్ చేశారు. గోదావరికి మరింత వరద వచ్చే అవకాశం ఉండటంతో ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులు ఆయా గ్రామాల్లో ఉద్యోగులకు తగిన సూచనలు చేస్తున్నారు. మరోవైపు ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో బుధవారం వరద నీటిని 2 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి కిందకు విడుదల చేశారు. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 883.70 అడుగులు ఉంది.

# ప్రజల చిరకాల కోరిన నెరవేరబోతున్న వేళ..

ఉత్తరాంధ్రవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే జోన్ ఏర్పాటులో మరో ముందడగు పడింది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. జోన్ పరిధి, డివిజన్లు, సిబ్బంది, ఇతర వివరాలతో కూడిన నివేదిక ను రైల్వే బోర్డుకు పంపగా.. పరిశీలించి కొన్ని మార్పులతో ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జోన్ సరిహద్దులు, డివిజన్లు, సిబ్బంది వివరాలతో కూడిన డీపీఆర్‌ను ఆమోదించింది.



**విశాఖపట్నం:** కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. జోన్ పరిధి, డివిజన్లు, సిబ్బంది వివరాలతో కూడిన డీపీఆర్‌ను ఆమోదించింది. కొత్త పోస్టులు సృష్టించకూడదని, ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆస్తులు, సిబ్బందిని కొత్త జోన్‌కు బదిలీ చేయడానికి రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. త్వరలోనే మిగిలిన పనులు మొదలవుతాయని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే జోన్ ఏర్పాటులో మరో ముందడగు పడింది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. జోన్ పరిధి, డివిజన్లు, సిబ్బంది, ఇతర వివరాలతో కూడిన నివేదికను రైల్వే బోర్డుకు పంపగా.. పరిశీలించి కొన్ని మార్పులతో ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జోన్ సరిహద్దులు, డివిజన్లు, సిబ్బంది వివరాలతో కూడిన డీపీఆర్‌ను ఆమోదించింది. రైల్వే బోర్డు కొన్ని ప్రతిపాదనలను తిరస్కరించగా.. కొత్తగా పోస్టులు సృష్టించకూడదని, ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించింది.

దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆస్తులు, సిబ్బందిని కొత్త జోన్‌కు బదిలీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే బోర్డు.. నీ తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ మధ్య రైల్వే జోన్ల పరిధిలోని సిబ్బంది, ట్రాక్ మెషీన్లు బదిలీ చేయడానికి అంగీకరించలేదు. జోన్‌కు సంబంధించి విశాఖపట్నంలో చేపట్టబోయే సివిల్ పనుల కోసం మరో రూ.200 కోట్లు కావాలని డీపీఆర్‌లో కోరారు. వెంటనే ప్రతిపాదనలు పంపితే.. వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రైల్వే బోర్డు ముడసర్లోవలో హెల్త్ యూనిట్ ఏర్పాటును తిరస్కరించింది.. కొత్తగా జీఎం పోస్టు మినహా ఇతర పోస్టులు సృష్టించకూడదని తేల్చి చెప్పింది. రైల్వే బోర్డు గుణుపూర్-పర్లాఖెముండి సెక్షన్, నౌపడ-గుణుపూర్ లైన్‌ను.. గుణుపూర్-తేరుబలి కొత్త లైన్ పూర్తయ్యే వరకు విశాఖపట్నం డివిజన్‌లో ఉంచాలనే ప్రతిపాదనకు నో చెప్పింది.

రైల్వే బోర్డు విశాఖపట్నం డివిజన్‌కు అవసరమైన సిబ్బంది కోసం (అధికారులు, సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడే కేటాయిస్తామని, ఫీల్డ్ సిబ్బందిని మాత్రమే విభజిస్తారు) డీపీఆర్‌లో చేసిన ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలో రైల్వే అధికారులు నివాసం ఉండేందుకు అవసరమైన అద్దెకు తీసుకునే ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలి అని రైల్వే బోర్డు సూచనలు చేసింది. మొత్తం మీద రైల్వే బోర్డు విశాఖపట్నం రైల్వే జోన్‌కు సంబంధించిన డీపీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే మిగిలిన పనులు మొదలవుతాయంటున్నారు.

# రూ.5వేల నుంచి రూ.10వేలు మాత్రమే..

**ఏపీ:** తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పి తక్కువ డబ్బులు జమ చేశారని వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించింది. తొమ్మిది, పది తరగతులు, ఇంటర్ చదివే ఎస్సీ విద్యార్థులకు కేంద్రం వాటా కింద రావాల్సిన సొమ్ము 20 రోజుల్లో వారి ఖాతాల్లో జమ అవుతుందని తెలిపింది. ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను అకౌంట్‌లలో జమ చేసిందని స్పష్టం చేసింది.

ఏపీలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నారు.. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15వేలు అందజేస్తామని ప్రభుత్వం చెప్పింది. అయితే గత ప్రభుత్వ హయాంలో చేసినట్లుగానే.. రూ.2వేలు పాఠశాలల నిర్వహణ కోసం మినహాయించుకుని ఒక్కొక్కరికి రూ.13వేల చొప్పున అకౌంట్‌లలో జమ చేశారు. అయితే తాజాగా తల్లికి వందన పథకం కింద కేవలం రూ.8,850మాత్రమే ఇస్తున్నరని ఆరోపిస్తూ కథనాలు వచ్చాయి. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరుకు చెందిన కొండేటి మరియమ్మ కుమారుడు అవినాష్ ఇంటర్ చదువుతుండగా.. తల్లికి వందనం పథకం ద్వారా ఆమెకు రూ.8,850 మాత్రమే వచ్చాయంటున్నారు.

ఆమె దీని గురించి ఆరా తీస్తే.. ఇది రాష్ట్ర ప్రభుత్వం వాటా అని, కేంద్రం వాటా త్వరలో వస్తుందని మెసేజ్ వచ్చిందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసినట్లుగా కథనాన్ని ప్రచురించారు. రూ.15 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు తక్కువ డబ్బులు ఇచ్చారని ఆమె ఆరోపించారట. ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తామని చెప్పి, ఆ తర్వాత రూ.13 వేలే ఇచ్చిందని.. ఇప్పుడు కొందరికి రూ.9 వేలు, కొందరికి రూ.8 వేలు, మరికొందరికి రూ.8,850 చొప్పున ఇచ్చిందే ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం తరఫున ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది.

'తల్లికి వందనం పథకం కింద కూటమి ప్రభుత్వం రూ.15,000లకు బదులు రూ.8,850లు మాత్రమే ఇచ్చిందని... 'ఇంటింటా నిజం - తల్లికి మోసం' అంటూ శీర్షిక పెట్టి ఒక పత్రికలో వార్తా కథనం వచ్చింది. ఈ వార్త పట్ల లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందనక్కరలేదు. అసలు విషయం ఏంటంటే.. రాష్ట్రంలో 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ 1, 2 సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 3.93 లక్షల మంది ఉన్నారు.. తల్లికి వందనం పథకంలో వీరికి సంబంధించి కొంత వాటాను కేంద్రం భరిస్తుంది. ఆ సొమ్ము బ్యాంక్ లింకేజి అయిన విద్యార్థులు/ తల్లి దండ్రుల



అకౌంట్‌లలో మరో 20 రోజుల్లో జమ అవుతుంది. అప్పటివరకు వారికి ఆర్థిక ఇబ్బంది తలెత్తకూడదన్న ఉద్దేశంతో ఈలోపుగానే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు రూ.382.66 కోట్లను వారి ఖాతాల్లో జమచేసింది. అందువల్లనే ఎస్సీ విద్యార్థుల ఖాతాలకు రూ.5,200 నుండి రూ.10,972/- వరకు జమచేయబడింది. మిగిలిన సొమ్మును కేంద్రం రాబోయే 20 రోజుల్లోపు తల్లులు/విద్యార్థుల ఆధార్-లింక్డ్ బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తుంది. కాబట్టి ఇటువంటి వార్తల పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని క్లారిటీ ఇచ్చారు. తల్లికి వందనం కింద పూర్తిగా డబ్బులు జమకాని వారికి.. మరో 20 రోజుల్లో మిగిలిన డబ్బులు కూడా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు.

# భారీ వర్షాలతో ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్ మూసివేత

**విజయవాడ:** ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డుపై బండరాళ్ల పడే ప్రమాదం ఉండటంతో ముందుగానే రాకపోకలు నిలిపివేశారు. భక్తులు మెట్లమార్గం లేదా లిఫ్ట్ ద్వారా వెళ్లాలని సూచించారు. ఆషాఢమాసం సారె మహోత్సవం ముగింపు సందర్భంగా దుర్గమ్మకు భక్తులు భారీగా సారె సమర్పించారు. ఉత్తరాంధ్రలో భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. వరదల కారణంగా పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచి, పంట పొలాలు నీట మునిగాయి.

గత రెండు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడ ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్‌ను తాత్కాలికంగా అధికారులు మూసివేశారు. బండరాళ్లు పడే ప్రమాదం ఉందని ముందుజాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశామని తెలిపారు. భక్తులు మెట్లమార్గం, లిఫ్ట్ ద్వారా కొండపైకి చేరుకోవాలని సూచించారు. అటు, కనకదుర్గమ్మకు ఆషాఢ మాసం సారె మహోత్సవం నేటితో ముగియనుంది. గురువారం సాయంత్రం వరకు అమ్మవారికి సారె సమర్పణకు దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు అవకాశం కల్పించారు.



అమావాస్య, ఆషాఢమాసం చివరి రోజు కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆషాడ మహోత్సవం చివరి రోజు కావడంతో అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు, పండితులు, పరిచారకులు కుటుంబ సమేతంగా దుర్గమ్మకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వారికి స్వాగతం పలికారు. దాదాపు రూ.4 లక్షల విలువ చేసే ఆభరణాన్ని ఆలయ పండితుల తరఫున అమ్మవారికి కానుకగా సమర్పించారు. ఆషాడమాసంలో అమ్మవారిని ఆడపడుచుగా భావించి.. భక్తులు సారె సమర్పిస్తుంటారు. ఈ మాసంలో అమ్మవారి దర్శనం కోసం భక్తులు లక్షల్లో తరలివచ్చి.. తమ శక్తిమేరకు కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.

అటు, ఉత్తర బంగాళాఖాతంలో గురువారం ఉదయం ఏర్పడిన అల్పపీడనం.. వచ్చే 24 గంటల్లో బలపడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇది మరో 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ వైపు పయనించే అవకాశం ఉందని చెప్పింది. దీనిప్రభావంతో ఉత్తరాంధ్రలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తయమ్యారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండేవారి అలర్ట్‌గా ఉండాలని సూచించారు. గురువారం ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అటు, మూడు రోజుల కిందట వరకు ఎండలతో అల్లాడిపోయిన ప్రజలను వరుణుడు కరుణించాడు. అయితే, అన్నదాతలకు ఈ ఆనందం అంతలోనే ఆవిరవుతోంది... ఎగువ నుంచి వరద పోటెత్తడంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచాయి. కొన్నిచోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పంట పొలాలు వరద ముంపులో చిక్కుకున్నాయి. ప్రస్తుతానికి రైతులకు ఇబ్బంది లేకున్నా మరో రెండు రోజులు భారీవర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఆమ్లెట్ గొడవ.. ఎంత ఘోరం



**పార్వతీపురం మన్యం:** జిల్లాలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య ఆమ్లెట్ విషయంలో చిన్న గొడవ జరిగింది. ఆమ్లెట్ సరిగా లేదని భర్త కోప్పడటంతో భార్య పిల్లలతో పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో మనస్తాపం చెందిన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చిన్న గొడవ ఎంతటి విషాదానికి దారితీసిందో చూడండి.

భార్యాభర్తలన్న తర్వాత చిన్న, చిన్న గొడవలు జరుగుతుంటాయి.. మళ్లీ వెంటనే కలిసిపోతారు. అయితే ఈ దంపతుల మధ్య ఆమ్లె చిచ్చు పెట్టింది.. చిన్నగా మొదలైన గొడవ ఏకంగా భర్త ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు తీసుకునేవరకు వెళ్లింది. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో జరిగిన ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. సాలూరుకు చెందిన పాలవలస శేఖర్‌కు విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం మిర్తివలసకు చెందిన ఆదిలక్ష్మితో నాలుగేళ్ల క్రితం పెళ్లికాగా.. ఒక కొడుకు, కూతురు ఉన్నారు. శేఖర్ వెదురు బుట్టలు తయారు చేసి విక్రయిస్తూ ఉపాధిపొందుతున్నాడు.. ఇలా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

ఆదివారం సాయంత్రం పనులు ముగించుకున్న శేఖర్ ఇంటికి వెళ్లి భార్య ఆదిలక్ష్మిని భోజనం పెట్టమన్నాడు. ఆమె భర్తకు భోజనంతో పాటు ఆమ్లెట్ కూడా వేసి ఇచ్చింది. అయితే ఆ ఆమ్లెట్ కొంచెం మాడిపోవడంతో భార్యపై శేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆమ్లెట్ ఎందుకు మాడిందంటూ వాగ్వాదానికి దిగాడు. భర్తపై కోపంతో ఆదిలక్ష్మి అలిగి ఇద్దరు పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అలా వెళ్లిన భార్య రెండు రోజులైనా తిరిగిరాలేదు.. ఆమె ఆదివారం వెళ్లింది కాబట్టి సోమవారం తిరిగి వస్తుందని ఎదురుచూసినా రాలేదు.ఆమె రెండు రోజులైనా రాకపోవడంతో మంగళవారం మధ్యాహ్నం సాలూరు నుంచి మిర్తివలస వెళ్లి పురుగుల మందు తాగాడు. వెంటనే తన స్నేహితులకు ఫోన్ చేసి చెప్పాడు.

స్నేహితులు వెంటనే మిర్తివలస వెళ్లి శేఖర్‌ను వెంటనే సాలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.. అక్కడ చికిత్సపొందుతూ శేఖర్ చనిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శేఖర్ మరణంపై భార్యకు సమాచారం ఇచ్చారు.. ఆ కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయింది. చిన్న ఆమ్లెట్ వివాదం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది.

# టీడీపీ ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్ట్..

**ఆ ఎమ్మెల్యే తనకు ఎన్ని మార్కులొచ్చాయో చెప్పేశారు**

**ఆంధ్రప్రదేశ్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ఎమ్మెల్యేల పనితీరుపై దృష్టి సారించారు. స్వయంగా ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్టులు అందజేస్తున్నారు. ఇప్పటివరకు 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశాలు పూర్తయ్యాయి. ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపరచుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు.

చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ఎమ్మెల్యేల పనితీరుపై ఫోకస్ పెట్టారు. ఆయనే స్వయంగా ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్టులు ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను సర్వేల ద్వారా తెలుసుకుని నివేదికలు రూపొందించారు. జూన్ 27 నుంచి ఎమ్మెల్యేలతో ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశాలు పూర్తయ్యాయి. ఒక్కో ఎమ్మెల్యేతో దాదాపు 45 నిమిషాల పాటు సమావేశమవుతున్నారు. ఎమ్మెల్యేలు పనితీరు ఇంకా మెరుగుపరచుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం రోజుకు ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. మొదటగా జూన్ 27న రంపచోడవరం ఎమ్మెల్యేతో ఈ సమీక్షా సమావేశాలు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం.. నంద్యాల జిల్లా శ్రీశైలం, నందికొట్కూరుతో సహా 21 నియోజక వర్గాల ఎమ్మెల్యేలతో ఇప్పటికే సమావేశా లు పూర్తయ్యాయి. బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లు, చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు ఎమ్మెల్యేలతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఇవాళ పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను సమావేశానికి రావాలని పిలిచారు.

చంద్రబాబు ఒక్కో ఎమ్మెల్యేతో దాదాపు అరగంట నుండి 45 నిమిషాల పాటు సమావేశమైన పలు అంశాలపై చర్చిస్తున్నారు. ఎమ్మెల్యేల పనితీరుతో పాటుగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తీసుకున్న చర్యలు, నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి, లోపాలు వంటి అంశాలు చర్చకు వస్తున్నాయి. బాగా పనిచేస్తున్న వారిని అభినందిస్తున్నారు.. కొన్ని నియోజ కవర్గాల్లో అవినీతి ఆరోపణలు, పార్టీ కార్యకర్తలతో సఖ్యత లేని చోట మార్పులు చేసుకోవాలని తేల్చి చెబుతున్నారు. అయితే అధినేతతో మాట్లాడేందుకు సమయం దొరకడంతో ఎమ్మెల్యేలు జోష్‌లో ఉన్నారు. తాజాగా ఈ ఎమ్మెల్యేల ప్రోగ్రెస్ కార్డుల గురించి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీని వాసరావు ప్రస్తావించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డిని తాను కలిసిన విషయంపై స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 19న తాను కుటుంబం తో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్లాన ని.. హైదరాబాద్ నుంచి తిరుపతికి విమానంలో వెళ్లినట్లు చెప్పారు. ఆ సమయంలో అదే విమాన ంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుం బం కూడా ప్రయాణించిందన్నారు కొలికపూడి శ్రీని వాసరావు. ఈ క్రమంలోనే పెద్దిరెడ్డిని సార్ బావు న్నారా అని పలకరించినట్లు చెప్పారు. జస్ట్ 8 సెకన్లు మాత్రమే ఆయనతో మాట్లాడానన్నారు. తాను తిరు పతిలో ఉండగానే సీఎంవో నుంచి కాల్ వచ్చిందని.. తాను మధ్యాహ్నం 3 గంటలకు వెళ్లి రాత్రి 10.40 గంటల వరకు అక్కడే ఉన్నానన్నారు.

# చెత్త ఇవ్వండి..సరుకులు తీసుకెళ్లండి

**ఆంధ్రప్రదేశ్:** పంచాయతీ రాజ్ శాఖ గ్రామాల్ని శుభ్రంగా ఉంచేందుకు 'స్వచ్ఛ రథం' అనే కొత్త కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి పనికిరాని వస్తువులు తీసుకుని, వాటి విలువకు తగ్గట్టు సరుకులు ఇస్తారు. గుంటూరులో ఇదివరకే మొదలైంది, ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లాలో కూడా ఆగష్టు 1 నుంచి మొదలుకానుంది. రామవరప్పాడులో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ రథం ఊరంతా తిరిగి చెత్త సేకరించి, ప్రజలకు ఉపయోగపడే వస్తువులు అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్వచ్ఛ రథం పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పనికిరాని వస్తువులను సేకరిస్తారు. వాటికి బదులుగా డబ్బులు లెక్కించి, అవసరమైన సరుకులు ఇస్తారు. గుంటూరు జిల్లాలో ఈ కార్యక్రమం ఈ నెల 10న ప్రారంభమైన సంగతి తెలిసిందే.. తాజాగా ఎన్టీఆర్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారు.

ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడును స్వచ్ఛ రథం పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేశారు. ఈ మేరకు ఒక వాహనాన్ని అద్దెకు తీసుకున్నారు.. దానిని స్వచ్ఛ రథంలా మార్చారు. ఆగస్టు 1 నుంచి అధికారులు రోజూ రెండు వార్డులు తిరిగేలా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేశారు. ఈ మేరకు వారంలో రెండు సార్లు గ్రామాల్లో ఇళ్ల దగ్గరకు వెళ్లి చెత్తను సేకరిస్తారు.. వాటికి బదులు డబ్బులు లెక్కగట్టి వాహనం వెనుక భాగంలో ఉండే నిత్యావసర సరుకులు ఇస్తారు. వాహనం ముందు భాగంలో పొడి చెత్తను ఉంచుతారు. గుంటూరు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. పలు గ్రామాల్లో స్వచ్ఛ రథం ద్వారా చెత్త, వ్యర్థాలను సేకరించి వాటికి డబ్బులు విలువ కట్టి సరుకులు ఉచితంగానే అందజేస్తున్నారు. గుంటూరు సమీపంలోని 11 గ్రామాలకు స్వచ్ఛ రథం ప్రతి 15 రోజులకోసారి వెళ్లేలా ప్లాన్ చేశారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా డబ్బాల్లో వేయాలని సూచిస్తున్నారు. ప్రజలు ఆ వ్యర్థాలను తీసుకొచ్చి స్వచ్ఛ రథం దగ్గర అప్పగిస్తే.. తూకం వేసి కిలోకి రూ. 16 నుంచి రూ. 20 వరకు



విలువ కడుతున్నారు. ఆ తర్వాత ఆ విలువను బట్టి నిత్యావసరాలు, వస్తువులు అందజేస్తున్నారు. స్వచ్ఛ రథం సిబ్బందికి ప్యాకెట్లు, ప్యాకింగ్ కవర్లు, పాత పేపర్లు, గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, పనికిరాని వస్తువులు, అట్టలు, ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు, కంప్యూటర్లకు సంబంధించిన వస్తువులు, నూనె డబ్బాలు ఇలా పనికిరాని వస్తువుల్ని తీసుకొచ్చి ఇవ్వొచ్చు. ఈ స్వచ్ఛ రథం పర్యవేక్షణ కోసం సచివాలయంలోని ఓ ఉద్యోగిని కేటాయించారు అధికారులు.

# 'పవర్'ఫుల్ లుక్స్‌లో రజనీకాంత్..



రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'కూలీ'. అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతి హాసన్, ఆమిర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన పాటలకు అనూహ్య స్పందన లభించింది. హైదరాబాద్ లో 'పవర్‌హౌస్' అనే మరో కొత్త సాంగ్ ని రిలీజ్ చేశారు. దీనికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ పవర్ ఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. అరివు లిరిక్స్ రాయడంతో పాటుగా అనిరుధ్ తో కలిసి పాట పాడారు. మంగళవారం రాత్రి విడుదలైన ఈ సాంగ్ యూట్యూబ్ లో మిలియన్ల వ్యూస్ తో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.

# 25 కేజీలు తగ్గిన బోనీకపూర్..



బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ తాజా లుక్‌తో నెటిజన్లను ఆశ్చర్యపరిచారు. జిమ్‌కి వెళ్లకుండానే రెండు నెలల్లో ఏకంగా 25 కిలోల బరువు తగ్గారు. ఈ వయసులో (69) ఇలాంటి మార్పు సాధించడంపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కఠినమైన డైట్ పాటించడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఫ్రూట్స్, జ్యూస్, జావర్ రొట్టెలు, సలాడ్స్, సూప్‌లతో కూడిన తేలికపాటి ఆహారమే తీసుకున్నానని చెప్పారు. పార్టీలు, ఫంక్షన్లకు దూరంగా ఉండటం కూడా సహాయపడిందని వెల్లడించారు. డెడికేషన్, మనోధైర్యంతో ఎవరైనా మారవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

ఈరోజుల్లో జనాలకి బరువు పెరగడం అనేది పెద్ద సమస్యగా మారిపోయింది. శరీరం ఎత్తు, వయసుకి తగినట్లుగా బరువు మెయింటెన్ చేయాలని డాక్టర్లు చెబుతుంటారు. బరువు ఎక్కువగా పెరిగితే ఎన్నో అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటీవల కాలంలో ప్రజలు వ్యాయామాలు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్, మిల్లెట్స్‌తో చేసిన వంటకాలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇక సినీ సెలబ్రెటీలు అయితే ఎంత వయసొచ్చినా స్లిమ్‌గా యంగ్‌గా కనిపిస్తుంటారు. కొందరేమో సినిమాల కోసం బరువు పెరగడం, తగ్గడం చేస్తుంటారు. అయితే ఇదంతా డైటీషియన్స్, పర్సనల్ ట్రైనర్స్ మార్గదర్శకత్వంలో చేస్తుంటారు.

ఇటీవల తమిళ నటుడు శింబు 10 రోజుల్లోనే ఏకంగా 10 కిలోల బరువు తగ్గినట్లు వార్తల్లో చూశాం. ఓ సినిమా కోసం శింబు అలా ట్రై చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తాజాగా బాలీవుడ్ సీనియర్ నిర్మాత, అతిలోక సుందరి శ్రీదేవి భర్త అయిన బోనీ కపూర్ తన లుక్‌తో అందరినీ ఆశ్చరపరిచారు. రెండు నెలల్లో ఆయన ఏకంగా 25 కిలోల బరువు తగ్గిపోయారు. అదికూడా జిమ్‌కి వెళ్లకుండానే. ఆయన లేటెస్ట్ ఫోటోలు చూసిన నెటిజన్లు షాకవుతున్నారు. అసలు ఈయన బోనీ కపూరేనా అని అనుమానం కూడా పడుతున్నారు. కొందరేమో ఫోటోలు ఎడిటింగ్ చేశారేమోనని కామెంట్లు పెడుతున్నారు.

కేవలం డైట్ ప్లాన్‌తో ఇది సాధ్యమైందని బోనీ కపూర్ చెబుతున్నారు. 'మార్నింగ్ ఫ్రూట్స్‌తో పాటు జ్యూస్‌లు, జావర్ రోటీ మాత్రమే తీసుకున్నా. లంచ్, డిన్నర్‌లో ఓన్లీ సలాడ్స్, సూప్‌లు తీసుకున్నారు. చాలా తేలికపాటి ఆహారం తీసుకోవడంతో పాటు అందులో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను. కొద్దిరోజులు పార్టీలు, ఫంక్షన్స్‌కి చెక్ పెట్టేశా. నా ఈ మార్పు వెనుక ప్రత్యేక శిక్షణ గానీ, మాయ గానీ లేదు. ఎలాగైనా బరువు తగ్గాలన్న డెడికేషన్, మనోధైర్యం మాత్రమే ఉన్నాయి. జిమ్‌కి వెళ్లకుండానే ఎవరైనా ఇలా మారొచ్చు. కానీ దానికి సరైన సన్నద్ధత, సంకల్పం ఉండాలి' అని తెలిపారు. బోనీ కపూర్ వయసు 69 ఏళ్లు. ఈ వయసులో ఆయన ఇలాంటి డైట్ పాటించి 25 కిలోల బరువు తగ్గడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది నిజంగా గొప్ప విషయం.. మిమ్మల్ని చూసి చాలామంది ఇన్‌స్పైర్ అవుతారంటూ పొగిడేస్తున్నారు.

# శ్రీలీలతో షూటింగ్..



శివ కార్తికేయన్, సుధా కొంగర కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పరాశక్తి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ 1965 బ్యాక్‌డ్రాప్‌లో పొలిటికల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. దాదాపు ?150-250 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు టాక్. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ షూటింగ్ లో ఓ టాలీవుడ్ హీరో జాయిన్ అయినట్లుగా తెలుస్తోంది.

తెలుగులో మంచి మార్కెట్ క్రియేట్ చేసుకున్న తమిళ హీరోలలో శివ కార్తికేయన్ ఒకరు. గతేడాది 'అమరన్' సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్.. 'పరాశక్తి' అనే భారీ చిత్రంతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. 'ఆకాశం నీ హద్దురా' ఫేమ్ సుధా కొంగర దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. అదేంటంటే, ఈ సినిమాలో ఓ టాలీవుడ్ హీరో కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది.

శివ కార్తికేయన్ కెరీర్ లో మైలురాయి సిల్వర్ జూబ్లీ సినిమా 'పరాశక్తి'. ఇందులో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇది ఆమెకు కోలీవుడ్ డెబ్యూ. జయం రవి మోహన్, అథర్వ మురళి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరితో పాటుగా రానా దగ్గుబాటి కూడా కీ రోల్ ప్లే చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా సెట్స్ నుంచి ఇటీవల ఓ వీడియో లీకైంది. ఇందులో రానా స్టైలిష్ లుక్‌లో కనిపించి అభిమానులను సర్ప్రైజ్ చేశారు. గడ్డం తీసేసి గుబురు మీసాలతో రానా



కొత్త లుక్‌లో ఆకట్టుకున్నారు. శివ కార్తికేయన్ కూడా దాదాపు అదే తరహా లుక్‌లో ఉండటం ఈ సినిమా నేపథ్యంపై ఆసక్తి రేపుతోంది. శివ కార్తికేయన్ నటించిన 'రెమో', 'వరుణ్ డాక్టర్', 'కాలేజ్ డాన్' 'అమరన్' లాంటి సినిమాలు తెలుగులోనూ మంచి విజయం సాధించాయి. దీంతో ఇప్పుడు 'పరాశక్తి' మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. రానా దగ్గుబాటి లాంటి పాన్ ఇండియా స్టార్ ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఈ సినిమాకు తెలుగులో కూడా మంచి బజ్ తీసుకురానుంది. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్ షూటింగ్ లో రానాతో పాటుగా శ్రీలీల కూడా పాల్గొంటున్నట్లు సమాచారం అందుతోంది.

ఇప్పటికే విడుదలైన 'పరాశక్తి' టైటిల్ టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. అందులో శివ కార్తికేయన్ ఒక విద్యార్థి నాయకుడిగా కనిపించనున్నారని తెలుస్తోంది. "సైన్యమై కదిలిరా... పెను సైన్యమై కదిలిరా..." అంటూ అతడు చెప్పే డైలాగులు టీజర్‌లో హైలైట్ గా నిలిచాయి. 1965 బ్యాక్ డ్రాప్ లో వాస్తవ సంఘటన ఆధారంగా ఒక పొలిటికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు సమాచారం. సుమారు 150-250 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

'పరాశక్తి' చిత్రాన్ని డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఆకాష్ భాస్కరన్, తిరుచిరాపల్లి నిర్మిస్తున్నారు. జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుందని వార్తలు వస్తున్నాయి. దళపతి విజయ్ చివరి సినిమా 'జననాయగన్' కూడా పొంగల్ సీజన్ లోనే షెడ్యూల్ చేయడంతో, దీనికి పోటీగా శివ కార్తికేయన్ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకొస్తారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై డైరెక్టర్ సుధా కొంగర స్పందిస్తూ.. విడుదల తేదీ నిర్ణయం పూర్తిగా నిర్మాతల చేతుల్లో ఉందని వివరణ ఇచ్చారు. త్వరలోనే రిలీజ్ డేట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# మహేష్ బాబు మెచ్చిన రొమాంటిక్ డ్రామా..



స్టార్ కాస్టింగ్ లేకుండానే 'సైయారా' చిత్రం బాలీవుడ్‌లో సంచలనం సృష్టిస్తోంది. మోహిత్ సూరి దర్శకత్వంలో, అహాన్ పాండే, అనిత్ పడ్డా జంటగా నటించిన ఈ రొమాంటిక్ డ్రామాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సైతం ఈ సినిమాను మెచ్చుకోవడంతో తెలుగు ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ సినిమా విడుదలైన ఐదు రోజుల్లోనే రూ.150 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు సృష్టించింది. స్టార్ కాస్టింగ్ లేకుండా, పెద్దగా ప్రచారం లేకుండా థియేటర్లలోకి వచ్చిన 'సైయారా' సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. ఎలాంటి అంచనాలు లేకుండా జులై 18న



రిలీజైన ఈ హిందీ చిత్రం.. ఇప్పుడు టాక్ ఆఫ్ ది బాలీవుడ్ గా మారింది. ప్రస్తుతం బీటౌన్ లో ఎక్కడ చూసినా ఈ సినిమా గురించే మాట్లాడుకుంటు న్నారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ చిత్రం గురించే డిస్కస్ చేసుకుంటున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సైతం ఈ సినిమాకి ఫిదా అవ్వడంతో తెలుగు ప్రేక్షకుల దృష్టి కూడా పడింది. బాలీవుడ్ డైరెక్టర్ మోహిత్ సూరి దర్శకత్వంలో 'సైయారా' సినిమా తెరకెక్కింది. మోహిత్ గతంలో 'ఆవారాపాన్' 'రాజ్' 'మర్డర్ 2' 'ఆషికీ 2', 'ఏక్ విలన్' వంటి సక్సెస్ ఫుల్ చిత్రాలను రూపొందించారు. ఇప్పుడు తనదైన శైలి రొమాంటిక్ మ్యూజికల్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. యష్ రాజ్ ఫిలిమ్స్ సంస్థ నిర్మించింది. ఈ సినిమాతో అహాన్ పాండే, అనీత్ పడ్డా హీరో హీరోయిన్లుగా పరిచయమయ్యారు. అహాన్ మరెవరో కాదు.. నటుడు చంకీ పాండే సోదరుడైన చిక్కీ పాండే కొడుకు, హీరోయిన్ అనన్య పాండే కజిన్. అనీత్ ఇంతకముందు 'సలామ్ వెంకీ' అనే సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. ఈ క్రమంలో సైయారాలో లీడ్ క్యారెక్టర్ ప్లే చేసింది. ఇద్దరూ తొలి ప్రయత్నంలోనే మంచి నటన కనబరిచి ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు.

'సైయారా' అనేది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీ. గొప్ప మ్యూజిక్ కంపోజర్ కావాలని కలలు గనే క్రిష్ కపూర్ (అహాన్ పాండే), వాణి బాత్రా (అనీత్ పడ్డా) అనే జర్నలిస్ట్ మధ్య నడిచే ప్రేమ ప్రయాణాన్ని ఈ సినిమాలో చూపించారు. వారి ప్రేమకథలో అనేక సవాళ్లు, ఎత్తుపల్లాలు ఉంటాయి. క్రిష్‌ని చూసి ఇష్టపడిన వాణీ, అతడితో పరిచయం పెంచుకుంటుంది. అది కాస్తా ప్రేమగా మారుతుంది. అప్పటికే మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వాణి లైఫ్ లోకి, మహేష్ అనే వ్యక్తి వస్తాడు. ఇంతకీ మహేష్ ఎవరు? అతడికి వాణికి సంబంధమేంటి? మహేష్ రాకతో క్రిష్‌లో వచ్చిన మార్పేంటి? క్రిష్-వాణిల ప్రేమ కథ చివరికి కంచికి చేరిందా లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

కథగా చెప్పుకుంటే 'సైయారా' సింపుల్ లవ్ స్టోరీనే. కానీ దీన్ని మనసుకు హత్తుకునే ఎమోషనల్ డ్రామాగా తీర్చిదిద్దారు మోహిత్ సూరి. తన స్క్రీన్ ప్లే ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేశారు. అహాన్ పాండే, అనీత్ పడ్డా ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ.. వారి పరిణితి చెందిన నటనకు ప్రశంసలు దక్కుతున్నా యి. ప్రధాన నటీనటులతో పాటుగా సంగీతం కూడా ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సాంగ్స్ అన్నీ చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. యూట్యూబ్ లో వీటికి మిలియన్ల కొలదీ వ్యూస్ వస్తున్నాయి. మిథూన్, సాచెట్-పరంపర, తనిష్క్ బాగ్చి, రిషబ్ కాంత్, విశాల్ మిశ్రా, ఫహీమ్ అబ్దుల్లా, అర్స్లాన్ నిజామీ వంటి సంగీత దర్శకులు ఈ సినిమా కోసం వర్క్ చేశారు. 'సైయారా' సినిమా నార్త్ లోనే కాదు సౌత్ లోనూ అదే మ్యాజిక్ క్రియేట్ చేస్తోంది. పలువురు సినీ ప్రముఖులు ఈ మూవీపై ప్రశంసలు కురిపించారు. మహేష్ బాబు, సుకుమార్ సోషల్ మీడియా వేదికగా చిత్ర బృందాన్ని అభినందించారు. "సైయారా టీంకి టేక్ ఏ బౌ. హానెస్ట్ స్టోరీ టెల్లింగ్, అద్భుతమైన ప్రదర్శనలతో అత్యద్భుతంగా ఎంతో అందంగా తెరకెక్కించిన చిత్రం ఇది. తమ పాత్రలను అద్భుతంగా పోషించినందుకు అహాన్‌పాండే, అనీత్ పడ్డాలకు.. దర్శకుడు మోహిత్ సూరికి హృదయపూర్వక శుభాకాంక్షలు" అని మహేష్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ ట్వీట్ తర్వాత టాలీవుడ్ లో ఈ చిత్రానికి మంచి క్రేజ్ వచ్చింది. 5 రోజుల్లోనే రూ.150 కోట్లు...

'సైయారా' మూవీ బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 4 రోజుల్లోనే రూ.100 కోట్లకుపైగా వసూలు చేసింది. 5 రోజుల్లోనే రూ.150 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి బాలీవుడ్‌కు కొత్త కళ తీసుకొచ్చింది. ఒక లవ్ స్టోరీ ఈ రేంజ్ లో వసూలు చేయడమంటే మామూలు విషయం కాదు. ట్రెండ్ చూస్తుంటే రానున్న రోజుల్లో మరిన్ని కలెక్షన్స్ వస్తాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# "వీరమల్లు'పై కనకవర్షం కురవాలి'..




పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' సూపర్ హిట్ కావాలని వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. "హరిహర వీర మల్లు సూపర్ డూపర్ హిట్టై కనక వర్షం కురవాలని కోరుకుంటున్నాను" అంటూ బుధవారం ఉదయం ట్వీట్ చేశారు. దీంతో నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. పవన్ అంటే భయమొచ్చిందా? నువ్వు కూడా ఫస్ట్ డే ఫస్ట్ షోకి వెళ్తావా? అంటూ కామెంట్లు చేశారు. అయితే కొన్ని వర్గాలు అంబటి హుందాతనాన్ని ప్రశంసిస్తూ, సినిమాని రాజకీయంతో కలపకూడదని అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద ఈ ట్వీట్ ప్రస్తుతం ఆన్‌లైన్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా ' హరిహర వీరమల్లు ' చిత్రం గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అంతకుముందే బుధవారం రాత్రి తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు ప్రదర్శించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సినిమాకి సంబంధించి టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ప్రీమియర్ షోలు, ఫస్ట్ డే కలిపి ఈ చిత్రం రికార్డు స్థాయిలో కలెక్షన్లు రాబట్టే అవకాశముందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

'హరిహర వీరమల్లు' చిత్రం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో సందడి వాతావరణం నెలకొంది. జనసేన పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఈ చిత్రానికి ప్రమోషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సినిమాని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేలా జన సైనికులు కృషి చేయాలని పిలుపునిస్తున్నారు. 'హరిహర వీరమల్లు' రిలీజ్ సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేష్ బుధవారం ట్వీట్ చేశారు. 'మా పవన్ అన్న సినిమా విడుదల సందర్భంగా సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ ఆయన పేర్కొన్నారు.



అయితే మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. 'పవన్ కళ్యాణ్ గారి "హరిహర వీర మల్లు" సూపర్ డూపర్ హిట్టై కనక వర్షం కురవాలని కోరుకుంటున్నాను' అంటూ ఆయన బుధవారం ఉదయం ట్వీట్ చేశారు. దీంతో నెటిజన్లు కామెంట్లతో ఆయన్ని ఆడేసుకుంటున్నారు. 'పవన్ అంటే ఇప్పుడు భయం పుట్టిందా.. సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నావ్, అసలు ఇది అంబటి రాంబాబు పేజీయేనా.. లేక ఫేకా, నువ్వు కూడా తొలిరోజే సినిమా చూసి రివ్యూ ఇవ్వు రాంబాబు, నువ్వు విషెస్ చెప్పినా చెప్పకపోయినా 'హరిహర వీరమల్లు' సూపర్‌హిట్ అవుతుంది, వైసీపీ నేతల్ని జైల్లో వేస్తున్నారని కాళ్లబేరానికి వచ్చావా రాంబాబు' అంటూ వరుస కామెంట్లతో రెచ్చిపోతున్నారు. మరోవైపు అంబటి రాంబాబు హుందాతనంతో సినిమా హిట్టు కావాలని కోరుకుంటే ఆయన్ని ఇలా అవమానించడం సరికాదని మరికొందరు అంటున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు అంబటి రాంబాబు పవన్ సినిమాలపై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అప్పట్లో రిలీజైన భీమ్లా నాయక్, బ్రో సినిమాలకు మీడియా సాక్షిగా రివ్యూ చెప్పిన అంబటి రాంబాబు.. అవి ఫ్లాప్ సినిమాలని తేల్చేశారు. అలాంటిది ఇప్పుడు పవన్ కళ్యాణ్ అధికారంలో ఉండటంతో ఆయన్ని కాకా పట్టేందుకు అంబటి రాంబాబు ఇలాంటి ట్వీట్స్ వేస్తున్నారని జన సైనికులు అంటున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,